నవభూమి
హైదరాబాద్
01 సెప్టెంబర్,2025 సోమవారం | పేజీలు:13
www.epaper.navabhoomi.in



# కాంట్రాక్టర్లతో కుమ్మక్కై కాళేశ్వరం అంచనాలు పెంచారు

- మల్లు భట్టి విక్రమార్క ఫైర్
- మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి
- కాళేశ్వరం కమిషన్ నివేదికపై తెలంగాణ అసెంబ్లీలో చర్చ జరుగుతోంది







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 31 :** కాళేశ్వరం ప్రాజెక్టుపై కేసీఆర్ ప్రభుత్వం చేసిన దోపిడీని ప్రజలు చూస్తున్నారని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు ఏమైనా దైవాంశ సంబూతులా అని ప్రశ్నించారు. ఘోష్ కమిషన్ పారదర్శకంగా విచారణ జరిపిందని ఉద్ఘాటించారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఆదివారం తెలంగాణ అసెంబ్లీలో లఘు చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడారు. కేసీఆర్, హరీశ్‌రావులకు పీసీ ఘోష్ కమిషన్ నోటీసు వచ్చింది కాబట్టే మీరు విచారణకు వెళ్లారని... చెప్పాల్సింది చెప్పారని తెలిపారు మల్లు భట్టి విక్రమార్క. ఇవ్వాల్సిన కాగితాలు ఇచ్చారని.. ఆ తర్వాతనే కమిషన్ రిపోర్ట్ ఇచ్చిందని గుర్తుచేశారు. తమకు కక్ష సాధింపు ఉంటే, ఇప్పటికే ఏం చేయాలో అది చేసే వాళ్లమని చెప్పుకొచ్చారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదిక అసెంబ్లీలో పెట్టొద్దని, చర్చ చేయొద్దని హైకోర్టుకు వెళ్లి చేయాల్సింది అంతా మీరే చేశారని వెల్లడించారు. కాంట్రాక్టర్లతో కుమ్మక్కై కాళేశ్వరం ప్రాజెక్టు అంచనాలను లక్ష కోట్లకు పెంచారని విమర్శించారు. ఎత్తిపోసిన నీళ్లకంటే మీరు కిందికి వదిలేసిన నీరే ఎక్కువ అని చెప్పుకొచ్చారు మల్లు భట్టి విక్రమార్క. బాబా సాహెబ్ పేరు ఉండొద్దని కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరును మార్చారని మల్లు భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు. ఈ ప్రాజెక్ట్ మీ కోసం కట్టుకున్నది కానీ ప్రజల కోసం కాదని స్పష్టం చేశారు. హరీశ్‌రావు అన్ని చెప్పారు కానీ కాళేశ్వరం రిపోర్ట్‌పై ఏం చేయాలో ఎందుకు చెప్పాలేదని ప్రశ్నించారు. ఈ నివేదిక పై ఏం చర్యలు తీసుకుందామో అందరూ చెప్పాలని సూచించారు. కాళేశ్వరం రిపోర్ట్‌పై ఓ నిర్దిష్టమైన నిర్ణయం ఈ రోజు జరగాలని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.దర్ నాయక్, వాట్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

**లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం నాలుగేళ్లలోనే కూలింది**

కాళేశ్వరం కమిషన్ నివేదికపై తెలంగాణ అసెంబ్లీలో చర్చ జరుగుతోంది. కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై లఘుచర్చను ప్రారంభించారు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి . కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.87,449 కోట్ల ఖర్చు అయిందని తెలిపారు. నిరుపయోగంగా మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం ఉన్నాయని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు గుండెకాయలాంటి మేడిగడ్డ కూలిందని వివరించారు. 20 నెలల నుంచి ఈ ప్రాజెక్టు నిరుపయోగంగా ఉండటం బాధాకరమని పేర్కొన్నారు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి.

అతిపెద్ద ప్రాజెక్టుగా కాళేశ్వరం పనులను కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిందని గుర్తుచేశారు. తెలంగాణకు ఇది చాలా బాధాకరమైన రోజు అని అభిప్రాయపడ్డారు. ప్రాణహిత - చేవెళ్ల కట్టాలని 2013లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని గుర్తుచేశారు. ప్రాణహిత - చేవెళ్లపై 2014 నాటికే రూ.11,600 కోట్లను అప్పటి ప్రభుత్వం ఖర్చు చేసిందని స్పష్టం చేశారు. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్టు సరికాదని నాటి ప్రభుత్వ కమిటీ చెప్పిందని వివరించారు. వాప్కోస్ రిపోర్టు రావడానికి ముందే మేడిగడ్డ బ్యారేజ్‌ను కట్టాలని కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని.. సాంకేతిక అంశాలను ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదని ప్రశ్నించారు. అయితే మంత్రి ఉత్తమ్ ప్రసంగానికి అడుగడుగునా బీఆర్ఎస్ నేతలు అడ్డుపడారు. కేబినెట్ అనుమతి లేకుండానే కాళేశ్వరం ప్రాజెక్టుపై కేసీఆర్ ప్రభుత్వం ముందుకు వెళ్లిందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పుకొచ్చారు. కాళేశ్వరం పూర్తి చేయడానికి రూ.లక్షా 27 వేలకోట్లు అవసరమని పేర్కొన్నారు. లక్ష కోట్లు ఖర్చు పెట్టి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్ష ఎకరాల కొత్త ఆయకట్టుకు కూడా నీరు ఇవ్వలేదని తెలిపారు. లక్ష కోట్లతో కట్టిన ప్రాజెక్టు నాలుగు ఏళ్లలోనే కూలిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2019 నుంచే ఈ ప్రాజెక్టులో లోపాలు బయట పడ్డాయని క్లారిటీ ఇచ్చారు. బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయొద్దని అధికారులు చెప్పినా బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు వినలేదని.. దాని ఫలితంగానే మేడిగడ్డ బ్యారేజ్ కూలిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి.

# సండేస్ అండ్ సైక్లింగ్ విస్తృతం చేయాలి

- రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 31 :** జాతీయ క్రీడ దినోత్సవ వేడుకల్లో భాగంగా గచ్చిబౌలి స్టేడియం వద్ద జరిగిన లిఫిట్ ఇండియా- సండేస్ ఆన్ సైకిల్‌లి కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి సైక్లింగ్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణహితానికి, పచ్చని జీవనశైలికి సైక్లింగ్ ఎంతో దోహదం చేస్తుందని, ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైన సైక్లింగ్ ను తెలంగాణలో విస్తృతంగా ముందుకు తీసుకెళ్లాలని ఆయన అన్నారు. భారత ప్రభుత్వం విస్తృతంగా చేపట్టిన సండేస్ ఆన్ సైక్లింగ్ అనే కార్యక్రమాన్ని జాతీయ ఫిట్నెస్ ఉద్యమంలా తెలంగాణలో నిర్వహించాలని" ఫిట్నెస్ కి డోస్ -అరగంట రోజ్ అన్న



నినాదాన్ని విద్యార్థుల్లో యువకుల్లో ఉద్యోగులు స్వచ్ఛంద సంస్థలు వివిధ వర్గాల ప్రజల్లో అవగాహన కలిగించే కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు.

క్రీడా కార్యక్రమాల్లో అందరూ పాల్గొనడం వల్ల సామాజిక బంధాలను బలపరుస్తాయని ఆయన అన్నారు. క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, తెలంగాణ క్రీడా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ జాతీయ క్రీడా దినోత్సవం తొమ్మిది రోజులపాటు ఘనంగా నిర్వహించి దేశంలోనే ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలబడిందని అన్నారు. పసి వయసు పిల్లలనుండి పండు ముసలి వరకు తెలంగాణ క్రీడా శాఖ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం హర్షనీయమని అన్నారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ,సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రోత్సాహంతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ నిర్వహించే కార్యక్రమాలకు దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుతున్నాయని, సైక్లింగ్ క్రీడను మరింతగా ప్రోత్సహించే కార్యక్రమాలు విస్తృత స్థాయిలో చేపడతామని అన్నారు

**స్పోర్ట్స్ పల్స్ ప్రారంభం**

తెలంగాణ క్రీడాకారులు సాధించిన విజయాలను, స్పోర్ట్స్



అథారిటీ కార్యక్రమాలను, సంక్షిప్తంగా సమాజానికి తెలియజేసి భావి క్రీడాకారులకు స్ఫూర్తి కలిగించే విధంగా రూపొందించిన నెలవారి సంచిక స్పోర్ట్స్ పల్స్ (క్రీడా నాడి)బులెటిన్ ను రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆవిష్కరించారు.

**అనూహ్యస్పందన**

ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైక్లింగ్ లో భాగంగా ఈరోజు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ గారు జెండా ఊపి ప్రారంభించిన సైకిల్ ర్యాలీ గచ్చిబౌలి స్టేడియం మెయిన్ గేటు నుండి ప్రారంభమై త్రిబుల్ ఐటీ జంక్షన్, గచ్చిబౌలి ఫ్లైఓవర్ పిస్తా హౌస్ ఐక్య షోరూం ఇనోరబిట్ నుండి కేబుల్ బ్రిడ్జి నుండి మాదాపూర్ వైపు అటు నుంచి భారతీయ విద్యా భవన్ టీ హబ్ డల్లాస్ సెంటర్ రోడ్డు నుండి బయో డైవర్సిటీ రోడ్డు మీదుగా గచ్చిబౌలి స్టేడియానికి చేరుకుంది. ఇందులో పాల్గొన్న దాదాపు 1,000 మంది సైక్లిస్టులకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ తరఫున సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సైకిలిస్టుల నుండి మంచి స్పందన లభించింది. సీనియర్ సిటిజన్స్ తో పాటు విద్యార్థులు



యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్. సోనీ బాలాదేవి తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి మల్లారెడ్డి ఐజీ (క్రీడలు ) రమేష్ డిసిపి వినీత్ గచ్చిబౌలి స్టేడియం అడ్మినిస్ట్రేటర్ కన్నం మధు వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు సైక్లిస్ట్ సంఘాల ప్రతినిధులు స్పోర్ట్స్ అథారిటీ అధికారులు పాల్గొన్నారు

# కేసీఆర్‌ను టార్గెట్ చేయడం తగదు

- రాత్రికి రాత్రే కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పిసిగోష్ఇచ్చిన కమీషన్ నివేదికను చర్చించేందుకు సమావేశాలు నిర్వహించడం రాజకీయ దురుద్దేశం
- వర్షాలు పడి, రైతులు రోడ్డున పడడంతో పాటు, యూరియా దొరక్క ఇబ్బందులు పడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి సోయిలేదు
- సిఎంకు హైకమాండ్ తప్ప ప్రజలను పట్టించుకోరు
- అసెంబ్లీ పవర్ పాయింట్ వద్ద మాట్లాడిన బిఆర్ ఎస్ఎల్పీ ఎమ్మెల్యే వివేకానంద్ అసెంబ్లీలో ప్రభుత్వ తీరుపై ఆగ్రహం



# పట్నం రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులుగా బానుచందర్ గౌడ్





**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 31 (నవభూమి ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా వై భానుచందర్ గౌడ్ ఎన్నికయ్యారు. ఆదివారం ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. 37 మంది రేషన్ డీలర్లు ఈ సమావేశానికి హాజరు కాగా మూడవసారి అధ్యక్షునిగా వై భానుచందర్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ కమిటీ గౌరవ సలహాదారులుగా ఏనుగు రామ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ అజీమ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా జంగమ్మ శంకర్, ఉపాధ్యక్షురాలుగా సునీత, కోశాధికారిగా జి మాధవి వెంకటరెడ్డి, కార్యదర్శిగా కె జ్యోతియాదయ్య తో పాటు పూర్తి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తనను మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్న కార్యవర్గ సభ్యులకు వై భానుచందర్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# లక్ష్మీ గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రత్యేక పూజలు

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 30 :** కెపిహెచ్‌బీ కాలనీ మూడో ఫేజ్‌లో లక్ష్మీ గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రులు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో ప్రతిష్టించిన విగ్రహాన్ని దర్శించుకోవడానికి భక్తులు ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ ఆహ్వానితులను అసోసియేషన్ సభ్యులు ఘనంగా స్వాగతించి, శాలువ కప్పి, మెమొంటోలు అందించి సన్మానిస్తున్నారు. అనంతరం వారితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. భక్తి గీతాలు, మంత్రోచ్చరణలతో ఆ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ వినాయక నవరాత్రులను ప్రతి ఏడాది శ్రద్ధా భక్తులతో నిర్వహిస్తూ, కాలనీలో సాంప్రదాయ ఉత్సవాలను ఘనంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎల్ఎన్ రెడ్డి,వెంకట్,గాలిరెడ్డి, కచిన్, శ్రీధర్, కోటేశ్వరరావు, భాస్కర్, అశోక్, ఆది రెడ్డి, మూర్తి రమణ, మధన్ సింగ్‌తో పాటు లక్ష్మీ గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు





# శేరిలింగంపల్లిలో ఘనంగా గణేష్ ఉత్సవాలు

## ■ గణనాథులను దర్శించుకున్న ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 31:** గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలు మండపాలను పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సందర్శించి విఘ్నేశ్వరుడిని దర్శించుకున్నారు. చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తిశ్రీ నగర్ ఉషోదయ ఎంక్లేవ్ లోని వినాయక మండపం వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమంలో కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే గాంధీ పాల్గొని పూజలు నిర్వహించారు. హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మదీనగూడలో గల మై హెూం జెవెల్ గేటెడ్ కమ్యూనిటీలో సొసైటీ ఆధ్వర్యంలో సెంట్రల్ పార్కులో ప్రతిష్ఠించిన గణనాథుడిని ఎమ్మెల్యే గాంధీ దర్శించుకున్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల, నల్లగండ్ల హుడా కాలనీ, అపర్ణ సైబర్ జోన్, అపర్ణ సైబర్ కమ్యూనిటీ, గోపన్ పల్లి సోఫా కాలనీ, ఎన్టీఆర్ నగర్ లలో ప్రతిష్ఠించిన వినాయక మండపాలను ఎమ్మెల్యే గాంధీ సందర్శించారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ విఘ్నాలు తొలగించి విజయాలను దరిచేర్చేవాడు వినాయకుడని, అందుకే దేవుళ్లలో మొదటి పూజలు అందుకునే ఆదిదేవుడుగా కొలుస్తారని అన్నారు. దేవగణాలకు అధిపతి కాబట్టి గణపతిగా పూజలు అందుకుంటున్నారని, సకల లోకాల సర్వ జనులకు శుభాలు కలిగించే ఆ బొజ్జ గణపయ్య పండుగను వినాయక చవితిగా అందరం ఘనంగా జరుపు కుంటున్నామని తెలియచేశారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని, చెరువులను కలుషితం చేయకుండా మట్టి వినాయకులను మన స్వగృహం ప్రాంగణంలోనే నిమర్జనం చేసుకోవాల్సింది గా కోరుతున్నామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ పూజా కార్యక్రమాల్లో నాయకులు, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీలవాసులు, తదితరులు పాల్గొన్నారు.









# పేదలకు వైద్య సేవలు అభినందనీయం

## ■ మై హెూమ్ జెవెల్‌లో పలు సేవా కార్యక్రమాలు
## ■ మట్టి గణపతి ప్రతిమ ప్రతిష్ఠాపనకు ప్రశంసలు
## ■ గణనాథుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 31:** పేదలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మదీనగూడలో గల మై హెూం జెవెల్ గేటెడ్ కమ్యూనిటీ లో ప్రతిష్ఠించిన గణనాథుడిని ఎమ్మెల్యే గాంధీ దర్శించుకున్నారు. సొసైటీ అధ్యక్షుడు ప్రశాంత్ కొంగటి, ప్రతినిధులు ఎమ్మెల్యే గాంధీని శాలువాతో సత్కరించారు. ప్రతి ఏటా మట్టి ప్రతిమను ప్రతిష్టించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతున్నారని జెవెల్ సొసైటీ ప్రతినిధులను ఎమ్మెల్యే ప్రశంసించారు. సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాలు ఇతర సొసైటీలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. గణేష్ మండపం వద్ద సంప్రదాయబద్ధంగా పూర్తి ఆధ్యాత్మికత చింతనతో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ఆదర్శనీయమని అన్నారు. జెవెల్ కమ్యూనిటీలో పనిచేస్తున్న 2500 మంది సర్వెంట్లు, కార్మికులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసిన ముగ్గురు డాక్టర్లను సొసైటీ ప్రతినిధుల సమక్షంలో ఎమ్మెల్యే గాంధీ శాలువాతో సత్కరించారు. జెవెల్ సొసైటీ సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని అన్ని చోట్ల నిర్వహించాలని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ సూచించారు. ఈ గణపతి పూజ, సాంస్కృతిక కార్యక్రమాల్లో సొసైటీ సభ్యులు, కమ్యూనిటీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.









## గణేష్ మండపాలు సందర్శించిన ఈటల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావులు

### గణపయ్య ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించిన నేతలు





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 31:** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ కూకట్ పల్లి నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావుతో పాటు నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పలు మండపాలను సందర్శించి విఘ్నేశ్వరుని ప్రత్యేక దర్శనం చేశారు. మండపాల నిర్వాహకులు ఈటెల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావుకు ఘన స్వాగతం పలికి శాలువ కప్పి సన్మానించారు. ఈటెల రాజేందర్ మాట్లాడుతూ నిర్వాహకులు ఎంతో అంకితభావంతో, భక్తిశ్రద్ధలతో ఉత్సవ ఏర్పాట్లు చేయడం అభినందనీయమని అన్నారు. గణపయ్య ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. భక్తి, ఆచారం, ఆనందంతో జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాలు సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గణేష్ మండపాల కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రధాని తల్లి అవమానంపై నిరసనకు పోలీస్‌ల అడ్డుకట్ట

### బీజేపీ నేత వడ్డేపల్లి రాజేశ్వరరావు హౌస్ అరెస్టు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 31:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తల్లిపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన అవమానకర వ్యాఖ్యలపై నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావును కూకట్‌పల్లి పోలీసులు గృహనిర్బంధం చేశారు. దీంతో ఆయన నిరసన కార్యక్రమంలో పాల్గొనకుండా అడ్డుపడ్డారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ నిరసన తెలిపే హక్కు ఉంటుందని, కానీ పోలీసులు అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజాస్వామ్య హక్కులను అణచివేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ప్రధాని కుటుంబాన్ని అవమానించడం అంటే దేశ ప్రజల్ని అవమానించినట్టేనని, రాహుల్ గాంధీ చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## అమ్మోరు తోట కాలనీలో అన్నదాన కార్యక్రమం

- గుండె ప్రసన్న రాఘవేందర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహణ
- నందివనపర్తిలో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు
- భగవంతుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి





**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 31 (నవభూమి ప్రతినిధి):** ప్రజలందరూ దైవ సన్మార్గంలో నడిచినట్లయితే శాంతి ముక్తి మార్గం లభిస్తుందని గుండె ప్రసన్న రాఘవేందర్ అన్నారు. యాచారం మండలం నందివనపర్తి గ్రామం అమ్మోరు తోట కాలనీ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు చాలా ఘనంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిష్టించిన గణనాథుడి మండపం వద్ద గుండె ప్రసన్న రాఘవేందర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదానం చేశారు. ఈ పూజా కార్యక్రమానికి హాజరైన మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు మూడేడ్ల వెంకటరెడ్డిలను కాలనీ వాసులు సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాలలో అన్నదానం గొప్పదని తెలిపారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని అదేవిధంగా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో సంతోషంగా పండుగ జరుపుకోవాలని పేర్కొన్నారు. యువత కూడా ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకో వడం సంతోషంగా ఉందన్నారు. కులమతాలకతీతంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవా దృక్పథం అలవడుతుందని, గ్రామాలలో స్నేహ పూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకుంటూ లోక కళ్యాణార్థం, క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నెర్ర శ్రీశైలం,షాహిద్, భూపతి రామకృష్ణ, పెరుమల్ల విక్రమ్, వంశీ, శెట్టిమళ్ళ శ్రీకాంత్, శ్రీనాథ్, పంబాల మధుకర్, శివాజీ, తెలగమళ్ళ రాజేందర్, ప్రశాంత్, కర్ణాకర్, శివ, అఖిల్(మిట్టు), గుండె మధు, కాలనీవాసులు పాల్గొన్నారు.

### బీజేపీ నేత డాక్టర్ ఎన్. వంశీరెడ్డి ఆధ్వర్యంలో

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

- వివేకానందనగర్ డివిజన్‌లో రాహుల్ గాంధీ చేసిన అవమానకర వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన ప్రదర్శన





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 31:** ప్రధాని నరేంద్ర మోదీ తల్లిపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన అవమానకర వ్యాఖ్యలను ఖండిస్తూ కూకట్‌పల్లి పరిధి వివేకానందనగర్ (122) డివిజన్‌లోని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కార్యకర్తలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ ఎన్. వంశి రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ నిరసనలో భాగంగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర బీజేపీ మాజీ అధికార ప్రతినిధి కొరడాల నరేష్ మాట్లాడుతూ, బీహార్ ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలు ప్రధాని మోదీ తల్లిని అవమానకర పదజాలంతో దూషించడం తీవ్ర ఆక్షేపనీయమన్నారు. ఇది కేవలం ప్రధానమంత్రిని అవమానించడం మాత్రమే కాదని, దేశంలోని ప్రతి తల్లిని అవమానించినట్టేనని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తమ వైఖరిని మార్చుకోవాలని, రాహుల్ గాంధీ వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. క్షమాపణలు చెప్పనిఎడల ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి, దేశ గౌరవాన్ని నిలబెట్టడానికి ఇలాంటి నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని బీజేపీ నేతలు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా కార్యదర్శి కళ్యాణి దుర్గాప్రసాద్‌తో పాటు పలువురు పార్టీ సీనియర్లు సుదర్శన్‌రావు, భాస్కర్ గౌడ్, గోపాలరావు, మనోజ్‌కుమార్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు రేపన్‌రాజు, వేణు, నాగేందర్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, లలితరెడ్డి, మమత, రవీందర్, కనకయ్య, లక్ష్మణ్, మనోజ్, రాజు ముదిరాజ్, దేవా, బంటి, వరుణ్, శివకుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మల్లి బాబు యాదవ్

**కామేపల్లి,నవభూమి, ఆగష్టు 31 :** మహా గణపతి నవరాత్రుల ఉత్సవం సందర్భంగా కామేపల్లి%జూ%మండలం పండితాపురం గ్రామంలోని రామాలయంలో మహా అన్నదాన కార్యక్రమం ఆదివారం జరిగింది.వందలా ది మంది పాల్గొన్న అన్నదాన కార్యక్రమంను ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ జెడ్పిటిసి,డిసి సిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రారంభించారు. వినాయకుని మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన తదనంతరం మల్లిబాబు యా దవ్ మాట్లాడుతూ దేశ వ్యా ప్తంగా దాదాపు 130 సంవత్స రముల క్రితం ప్రారంభించిన గణపతి నవరాత్రి ఉత్సవాలు దేశ ప్రజల సమైక్యతకు స్వాతంత్ర ఉద్యమకాంక్షకు ప్రతీకగా నిలిచిపోయాయని, నాటినుండి నేటి వరకు ఏటేటా గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రతి పల్లెలో నగరాలలో భారీ మండపాలతో, భారీ విగ్రహాల సెట్టింగులతో యువకులు అత్యుత్సాహంగా పాల్గొంటున్నారని తెలిపారు. గణపతి నవరాత్రుల కార్య క్రమాలను శాంతియుతంగా సుకృద్భావ వాతావరణంలో జరుపుకోవాలని, ప్రతి ఒక్కరికి ఆ గణనాథుని ఆశీర్వాదాలు కలిగాలని, గ్రామాలలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడి పంటలతో పచ్చని పైర్లతో కళకళలాడాలని,భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో గుంటుపల్లి వెంకట్రావు,దిండిగల శబరి నాథ్,భూక్య నాగేంద్రబాబు, జక్కంపూడి వెంకటేశ్వర్లు,,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలు సందర్శించిన బండి రమేష్, స్థానిక నేతలతో కలిసి ప్రత్యేక పూజలు





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 31:** టీపీసీసీ ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్‌పల్లి కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ ఆదివారం నియోజకవర్గ పరిధిలోని పలు వినాయక మండపాలను సందర్శించారు. కెపిహెచ్బి కాలనీ, మూసాపేట, అల్లాపూర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మండపాలను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి రమేష్ దర్శించుకున్నారు. విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాల నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలలో పాల్గొని భక్తులకు ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ భక్తులందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని గణనాథుడి ఆశీర్వాదాలు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలపై ఉండాలి



**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 31:(నవభూమి ప్రతినిధి)-** నియోజకవర్గం పరిధిలో పలువినాయక మండపాలను దర్శించుకున్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి ఈ కార్యక్రమంలో గాజులరామ డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత నరేష్ గౌడ్ వీరాచారి శ్రీనివాస్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## 3న కరీంనగర్‌కు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు

**కరీంనగర్-నవభూమి:** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు జిల్లాకు సెప్టెంబరు 3న వస్తున్నారని, ఆయనకు ఘన స్వాగతం పలకాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో బీజేపీ ముఖ్య నేతల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడి జిల్లా పర్యటనను విజయవంతం చేయాలన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలన్నారు. నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా ఎన్నికలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు.

# రెయిన్‌బో విస్టాస్‌లో ఘనంగా గణేశ్ ఉత్సవాలు

- ఆద్యంతం అలరిస్తున్న మినీ ఇండియా వైభవం
- వేడుకల్లో పాల్గొంటున్న 13 బ్లాకులలో నివసిస్తున్న సుమారు 2,600 కుటుంబాలు, 10,000 మంది నివాసితులు
- ఎటువంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్న నిర్వాహకులు



**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 31:** కుకట్పల్లి రెయిన్‌బో విస్టాస్ రాక్ గార్డెన్‌లో జరుగుతున్న 11 రోజుల గణేశ్ ఉత్సవాలు ఆధ్యాత్మికత, సాంస్కృతిక వైభవాల సమ్మేళనంతో ఆకట్టుకుంటున్నాయి. మినీ ఇండియా ను తలపించేలా, 13 బ్లాకులలో నివసిస్తున్న సుమారు 2,600 కుటుంబాలు (10,000 మంది నివాసితులు) ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం పూజలు, పారాయణాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. సాయంత్రం వేళల్లో భరతనాట్యం, కూచిపూడి, భక్తి నృత్యాలు, పిల్లలు, యువతీ యువకుల ప్రదర్శనలు, టాంబోలా వంటి వినోద కార్యక్రమాలు సందడి చేస్తున్నాయి. మిలే సుర్ మేరా తుమ్హారా గీతం సమాజంలో ఐక్యత స్ఫూర్తిని చాటింది. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ బ్లాక్ వారీగా దాతల సహకారంతో ప్రసాదం పంపిణీ జరుగుతోంది. ఈ వేడుకల్లో మహిళలు ప్రదర్శించిన ఐక్యతలో వైవిధ్యం అనే ప్రత్యేక కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కుటుంబాలు తమ సంప్రదాయాలను ఒకే వేదికపై పంచుకోవడం ద్వారా కమ్యూనిటీలోని వైవిధ్యాన్ని ప్రతిబింబించారు. వర్షం వల్ల ఇబ్బందులు తలెత్తకుండా జర్మన్ హ్యాంగర్స్ టెంట్ ఏర్పాటు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పిల్లల కోసం 'ఫ్రీడమ్ ఆయిల్' సంస్థ బహుమతులతో కూడిన క్విజ్ పోటీ నిర్వహించింది. ఈ ఉత్సవాలు సెప్టెంబర్ 6న నిమజ్జనంతో ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, నిమజ్జనం కూడా ప్రాంగణంలోనే జరుగుతుందని వివరించారు. ఈ వేడుకలను మేనేజింగ్ కమిటీ సమన్వయం చేస్తోంది. అధ్యక్షులు టి. సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు జె. కృపాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోయ రామ్ తిలక్, కోశాధికారి జి. వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఈ కమిటీ పనిచేస్తోంది. నివాసితుల విశేష సహకారంతో రెయిన్‌బో విస్టాస్ గణేశ్ ఉత్సవాలు హైదరాబాదులో కమ్యూనిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న అత్యంత విజయవంతమైన వేడుకలుగా నిలుస్తున్నాయి.

# పలు వినాయక మండపాలు సందర్శించిన కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, రంగారావులు

- స్థానికులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ దంపతులు





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి న్యూస్ ఆగస్టు 31:** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్‌లోని పలు కాలనీలు, అపార్ట్మెంట్లలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు సందర్శించారు. మాధవరం నగర్ కాలనీ ఏ బ్లాక్ వెల్ఫేర్ అసోసియేషన్, నవభారత్ వెల్ఫేర్ అసోసియేషన్ వెంకటేశ్వరనగర్, ఏఎస్ రాజు నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, ఈనాడు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, వివి నగర్ అపార్ట్మెంట్స్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ఆల్విన్ కాలనీ ఫేస్ 1 వెల్ఫేర్ అసోసియేషన్, వెంకటేశ్వరనగర్ 33 బ్లాక్ రోడ్ నెం.5, రోడ్ నెం.9, దినబంధు కాలనీ చౌరస్తా, లక్ష్మీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్, శాంతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్, కూకట్‌పల్లి శివాలయం పక్క వీధి, లక్ష్మీ సాయి అపార్ట్మెంట్స్ జివి హైట్స్, ప్లాట్ నెం.360 దగ్గర వివేకానందనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రోజాదేవి మాట్లాడుతూ...కాలనీల్లో, అపార్ట్మెంట్లలో భక్తిశ్రద్ధలతో వినాయక మండపాలు నిర్వహించడం సంతోషకరమని, విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలో సుఖశాంతులు వెల్లివిరియాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, మండప నిర్వాహకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# గణనాదులను దర్శించుకున్న కెకె ఎంట్రీస్ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్





**కుత్బుల్లాపూర్ - ఆగస్టు31:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలో గణనాథుడి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈరోజు 125 గాజులరామారం డివిజన్ మహాదేవపురం, షిరిడిహిల్స్, బాలయ్య నగర్, విఎస్ఆర్ అపార్టుమెంట్, సాంస్కృతి ఎంక్లేవ్ మరియు 126 డివిజన్ జగద్గిరిగుట్టలో కెకెఎం ట్రస్ట్ ఛైర్మన్,కాంటెస్ట్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ గణపతి మండపల వద్దకు వెళ్ళి ప్రత్యేక పూజలు చేశారు..అనంతరం కూన శ్రీనివాస్ గౌడ్ కి అసోసియేషన్ సభ్యులు శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు భక్తి, శ్రద్ధలతో నవరాత్రులు పూజలు చేసి గణనాథుడి ఆశీస్సులు పొందాలని కోరారు. గణనాథుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు సిహెచ్ బుచ్చిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, రాధాకృష్ణ, ప్రసాద్, సత్య, నరేష్ గౌడ్, యాదవరావు, నాగేష్, అరుణ్, అభిలాష్ గౌడ్, గురువారెడ్డి, పవన్, సుజీత్ రెడ్డి, యామ్, గార్లతో పాటు పాల్గొన్నారు

# కూకట్‌పల్లి ఏఎస్ రాజు నగర్‌లో వినాయక లడ్డూ రూ.1.90 లక్షలకు సొంతం



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 31:** కూకట్‌పల్లి ఏఎస్ రాజు నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలంపాటలో విశేష స్పందన లభించింది. శిరీష, సంధ్య, సురేఖ, సంతోషి, స్వాతి, శ్రీవల్లి, రమ్య, ప్రియాంక, రిషికలతో కూడిన మిత్రబృందం లడ్డూని రూ. 1,90,000లకు సొంతం చేసుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రబెల్లి సతీష్‌రావు లడ్డూ ప్రసాదాన్ని విజేతలకు తన చేతుల మీదుగా అందజేశారు.

# మాల్‌లో ఘనంగా ముద్దం గణేష్ గౌడ్ జన్మదిన వేడుకలు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 31 (నవభూమి ప్రతినిధి):** యాచారం మండలం మాల్ గ్రామపంచాయతీ పరిధిలో ముద్దం గణేష్ గౌడ్ జన్మదిన వేడుకలు ఆదివారం రోజు ఘనంగా జరిగాయి. దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే బాలు నాయక్ ముఖ్య అనుచరులు చింతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు కొప్పోల్ అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణేష్ గౌడ్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మిత్రులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర భూముల పరిరక్షణ సమితి చైర్మన్ పల్లపు విజయ్, బీఆర్ఎస్ నాయకులు చిన్నోళ్ళ చిన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నాల వేణు కుమార్, సికిల మెట్ల కిరణ్ కుమార్, ముద్దం నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజున వైద్య విద్యార్థినికి ఆర్థిక సాయం

**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 31(నవభూమి ప్రతినిధి)-** హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఎంబిబిఎస్ వైద్య విద్యార్థినికి రాత్లవాత్ సునీతకిదాత వై. అనూష అసిస్టెంట్ ఇంజనీర్, విద్యుత్ శాఖ వారు తన పుట్టినరోజు సందర్భంగా అనూష, క్రాంతి చేతుల మీదుగా 20,000 /- రూ ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో అందించినట్లు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. రాత్లవాత్ సునీతకి కరీంనగర్ చల్మెడ ఆనందరావు వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నది కుటుంబ నేపథ్యం సైదాబాద్ సింగరేణి కాలనీలో నివాసం ఉంటూ తండ్రి ఆటో నడుపుతున్నాడు తల్లి మతిస్థిమితంలేక ఆర్థికంగా ఇబ్బంది ఎదుర్కొంటున్న వైద్య విద్యార్థినీ కుటుంబానికి 20,000 రూ అందించినందుకు ఆసరాగా నిలబడి అనూష, క్రాంతి కి ప్రత్యేక ధన్యవాదాలు.



# మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

- పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ
- మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన గాంధీ



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 31:** వినాయక చవితి పర్వదినం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైదర్‌నగర్ డివిజన్‌లో జయభారత్‌నగర్, శ్రీనివాస కాలనీ, నెస్ట్ అపార్ట్‌మెంట్ మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, వినాయకుడు విఘ్నాలను తొలగించి విజయాలను దరిచేర్చే దేవుడని, అందుకే ఆయనను విఘ్నేశ్వరుడిగా పూజిస్తారని అన్నారు. ఏనుగు తల, మనిషి శరీరం కలిగి ఒకే దంతంతో



ఉండటం వలన ఏకదంతుడిగా, దేవగణాలకు అధిపతి కావడంతో గణపతిగా కొలుస్తారని వివరించారు. వినాయక చవితిని కుటుంబ సభ్యుల మధ్య సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పండుగను ఘనంగా నిర్వహించేందుకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. మట్టి వినాయకులను పూజించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించి, చెరువులను కలుషితం చేయకుండా వీలైనంత వరకు స్వగృహ ప్రాంగణంలోనే నిమజ్జనం చేయాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో మహిళలు ముందుండాలని, భావితరాల కోసం పర్యావరణహిత పండుగ సంస్కృతిని అలవరుచుకోవాలని గాంధీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, భక్తులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ప్రాణం తీసిన అన్నాతమ్ముళ్ళ మధ్య భూవివాదం

- 11 గుంటల భూమి విషయంలో పరస్పరం దాడులు
- మరో మహిళ పరిస్థితి విషయం
- దండుమైలారం గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు
- గ్రామంలో భారీగా మోహరించిన పోలీసులు

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 31 (నవభూమి ప్రతినిధి):** అన్నాతమ్ముళ్ళ మధ్య భూవివాదం దండుమైలారంలో తమ్ముడి దారుణ హత్యకు దారి తీసింది. 11 గంటల భూమి విషయంలో చెలరేగిన ఘర్షణ కొడవళ్ళు, గొడ్డల్ల తో నరుక్కునే వరకు వెళ్ళింది. ఈ ఘర్షణలో ఒకటి ప్రాణం పోగా మరో మహిళ ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుంది. పలువురికి తీవ్ర గాయాలతో ఆసుపత్రులు పాలయ్యారు. ఈ ఘటనతో దండుమైలారం గ్రామం ఒక్కసారిగా ఉలిక్కి పడింది. ఇరు వర్గాల ఒకరిపై ఒకరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకోగా గ్రామంలో ఉధృత పరిస్థితులు నెలకొన్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీగా మోహరించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని దండుమైలారం గ్రామానికి చెందిన గుడేటి జంగయ్య అనే వ్యక్తికి గ్రామంలోని సర్వేనెంబర్ 156, 158, 159లో 18 ఎకరాల 12 భూమి ఉంది. ఈ భూమిని తన కుమారులు గుడేటి నరసింహ, గుడేటి మల్లయ్య, గుడేటి యాదయ్య, గుడేటి జంగయ్యలకు ఒక్కో భాగానికి నాలుగు ఎకరాల 23 గుంటల భూమి చొప్పున పంపకాలు జరుగాయి. అయితే గుడేటి మల్లయ్య, గుడేటి జంగయ్య అనే కొడుకులకు 11 గంటల భూమి తక్కువగా వచ్చింది. గుడేటి నరసింహ, గుడేటి యాదయ్యలకు అదనంగా 11 గుంటల భూమి ఉంది. ఈ విషయమై గత రెండు, మూడు సంవత్సరాలుగా వారి మధ్య



గొడవలు జరుగుతున్నాయి. ఇటీవల ఇరువురు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేసుకున్నారు. అయితే గుడేటి మల్లయ్య, గుడేటి జంగయ్య కుమారులు ఈ భూమి విషయమై నరసింహ, యాదయ్య వారసులను అడుగుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఇరువురు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకున్న తరుణంలో ఆదివారం గుడేటి నరసింహ, గుడి యాదయ్య వారసులు సదరు వివాదాస్పదమైన భూమిలోకి వెళ్ళి నాట్లు వేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న గుడేటి మల్లయ్య, గుడేటి జంగయ్య వారసులు బాలరాజు, ధనరాజు, వెంకటరాజు, పావని, మంజుల అడ్డుకునేందుకు అక్కడకు వెళ్లారు. దాంతో ఒక్కసారిగా గుడేటి నరసింహ, గుడేటి యాదయ్య వారసులైన గులేటి బాలరాజు, శ్రీశైలం, యాదయ్య, లింగస్వామి, ప్రసాద్, పద్మ, అర్చన, దేవకమ్మ, పారిజాతలు కలిసి ఒక్కసారిగా గుడేటి బాలరాజుపై గొడ్డళ్లు, కొడవళ్ళతో విరుచుకుపడ్డారు. విచక్షణ రహితంగా నరికి దాడి చేయగా బాలరాజు అక్కడికక్కడే తీవ్ర గాయాలతో మృతిచెందాడు. బాలరాజుపై జరుగుతున్న దాడిని అడ్డుకోబోయిన బాలరాజు తమ్ముని భార్య మంజులకు తీవ్ర గాయాలు కాగా పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘర్షణలో గాయాల పాలైన వారు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గ్రామస్థుల నుండి వివరాలు సేకరించమని, పరస్పరం ఫిర్యాదులతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు తెలిపారు.

# ఉర్దూ జర్నలిస్టులకు మరో దఫా తరగతులను త్వరలోనే

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 31 :** ఇంగ్లీష్, తెలుగు భాషల్లో ఇతర భాషల పదాలను రిపోర్టింగ్‌లో వాడుతున్నామో అదే విధంగా ఉర్దూ భాషలో చేసే రిపోర్టింగ్‌లో కూడా వాడాలని, దీనికి అవసరమైన సహాయాన్ని మీడియా అకాడమి అందిస్తుందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఉర్దూ జర్నలిస్టులకు మరో దఫా తరగతులను త్వరలోనే మీడియా అకాడమి నిర్వహిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఆదివారంనాడు నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ భవనంలో ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టులకు రెండు రోజులపాటు శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉర్దూ జర్నలిస్టులు మీడియా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మీడియా చట్టాలు జర్నలిస్టులకు ఏ విధంగా రక్షణ కల్పిస్తాయి, జర్నలిస్టులకు ఉన్న సౌకర్యాలు, వాటి వినియోగంపై ఆయన వివరించారు. శిక్షణా తరగతులలో మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫేసర్ డాక్టర్ మహ్మద్ అలీ సర్వారీ ఇన్వెస్టిగేషన్ జర్నలిజం, గతం, వర్తమానం, భవిష్యత్తు - మీడియా ధోరణులు, మీడియాలో వస్తున్న మార్పులు, సోషల్ మీడియా, యూట్యూబ్ లో వస్తున్న వార్తలపై సంక్షిప్తంగా వివరించారు. ఎతేమాద్ ఉర్దూ దిన పత్రిక న్యూస్ ఎడిటర్ షజీయుల్లా ఫీరాసత్ మీడియా ట్రాన్స్ లేషన్, టెక్నిక్స్, వార్తా కథనాలు - ప్రత్యేక కథనాలు ఎలా రాయాలో తెలియజేశారు. గవాహ్ పత్రిక ఆన్లైన్ ఎడిటర్ సయ్యద్ ఖాలేద్ షహబాజ్ రిపోర్టింగ్ స్కిల్స్ గురించి ఉర్దూ జర్నలిస్టులకు వివరించారు.

సీనియర్ ఉర్దూ జర్నలిస్ట్ మాజీద్ ఫెమినిజమ్, చైల్డ్ రైట్స్, జర్నలిస్టులకు ట్రైనింగ్ ఆవశ్యకతలో చేయాల్సిన రిపోర్టింగ్, చేయకూడని రిపోర్టింగ్ తప్పులపై క్లుప్తంగా వివరించారు. ఈ శిక్షణా తరగతులలో పాల్గొన్న ఉర్దూ జర్నలిస్టులకు తెలంగాణ మీడియా అకాడమి నుండి సర్టిఫికేట్లు అందించడం జరిగింది. కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## బాచుపల్లి ఇందిరా నగర్ శ్రీ శ్రీ పోచమ్మ యూత్ అసోసియేషన్ వారి లడ్డు దక్కించుకున్న వీరేష్ చారి

**వేలం పాటలో రూ.1. 65 పలికిన వినాయకుని లడ్డు**





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 31:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి ఇందిరా నగర్ శ్రీ శ్రీ పోచమ్మ దేవాలయ ఛైర్మెన్ సయ్యద్ సలీంమాజీ కో ఆప్షన్ సభ్యులు. శ్రీ శ్రీ పోచమ్మ యూత్ అసోసియేషన్ సభ్యులు ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాథుడు ఐదు రోజులు ప్రత్యేక పూజలు అందుకున్న అనంతరం, ఇందిరా నగర్ శ్రీ శ్రీ పోచమ్మ యూత్ అసోసియేషన్ సభ్యులు గణపతి లడ్డు వేలం పాటలో స్థానికులు వీరేష్ చారీ రూ 1,65,000/-కు సంయుక్తంగా వేలంపాటలో లడ్డూను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు కాసాని సుధాకర్, బాలాజీ నాయక్, చిట్ల దివాకర్, పెద్దిరెడ్డి సుజాత, నాయకులు సలీం, దూసకంటి వెంకటేష్, సాంబశివరెడ్డి, హరియా నాయక్, లోకేష్ నాయక్, హనీఫ్,షన్వాబ్, స్థానిక నాయకులు, శ్రీ శ్రీ పోచమ్మ యూత్ అసోసియేషన్ సభ్యులు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు

## గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 31:(నవభూమి ప్రతినిధి)** వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని విమానపురి కాలనీలో, సంక్షేమ సంఘం వారు ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద, వారియొక్క ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కె.యం. ప్రతాప్ విచ్చేసి విఘ్నేశ్వరునికి ప్రత్యేకపూజా కార్యక్రమాలను నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విమానపురి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సుధాకర్ గౌడ్, సలహాదారులు జిట్టా రామేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి జిట్టా బలవంత్ రెడ్డి, కోశాధికారి అరుణ్ కుమార్, కృష్ణ గౌడ్, బలరాం రాజు, రామారావు, హనుమంతరావు, సాయి, మనీ పాల్గొన్నారు





# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

- మియాపూర్‌లో బీజేపీ నాయకుల ధర్నా
- అరెస్ట్ చేసి నార్సింగి పీఎస్‌కు తరలింపు
- ప్రధాని తల్లిపై నీచమైన వ్యాఖ్యలపై ఆగ్రహం
- శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ ధ్వజం





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి ఆగస్టు 31:** ప్రధాని నరేంద్ర మోదీ తల్లి పట్ల అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఇండీ కూటమి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మియాపూర్ క్రాస్ రోడ్ వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం, నిరసన కార్యక్రమం చేపట్టగా మియాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు అడ్డుకోవడంతో జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిజెపి నాయకులు పెద్దపెట్టున నినాదాలు చేశారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ, ఇండీ కూటమి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి తోపుగొండ మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు పోరెడ్డి బుచ్చిరెడ్డి, రాచమల్ల నాగేశ్వర్ గౌడ్, జిల్లా నాయకులు కృష్ణంరాజు, దుర్గాప్రసాద్, మాణిక్ రావు, డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్, జితేందర్, మహేష్ యాదవ్, నర్సింగ్ యాదవ్, నరసింహా చారి, సీతారామరాజు, గణేష్, పట్టాభిరామ్, జితేందర్, నియోజకవర్గ బీజేపీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకొని నార్సింగి పోలీస్ స్టేషనుకు తరలించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ అధికారాన్ని అడ్డుపెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం శాంతియుతంగా నిరసన తెలుపడానికి అవకాశం ఇవ్వకుండా అక్రమంగా అరెస్టు చేయడం కాంగ్రెస్ పార్టీ నిరంకుశ పాలనకు నిదర్శనమని ధ్వజమెత్తారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తల్లి గురించి కాంగ్రెస్-ఆర్జేడీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి చేసిన అసభ్యకరమైన వ్యాఖ్యలు ప్రతి భారతీయుడి హృదయాన్ని కలిసి వేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసారి కూడా బీహార్ రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా నారీ శక్తి ముందుకు వచ్చి ఇండీ కూటమికి బుద్ధి చెప్పుతారని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి నాయకులు శాంతిభూషణ్ రెడ్డి, ప్రసాద్, రాజు శెట్టి, గొల్లపల్లి రామ్ రెడ్డి, శ్రీనివాస్, శివరామ్, విష్ణువర్ధన్ రెడ్డి, సందీప్ గౌడ్, ఆంజనేయులు యాదవ్, శ్రీనివాస్ యాదవ్, రాము, షేక్ చాంద్, సురేష్, మాన్యం, అభిషేక్, ప్రభాకర్, శివ భాష, జ్యోతి, వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

# వినాయక మండపాల్లో అన్నదానం, ప్రత్యేక పూజలు

- ముఖ్యఅతిథిగా హాజరైన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 31:** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా కూకట్ పల్లి పరిధిలో పలు వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కెపిహెచ్బి 5వ ఫేజ్, కొమ్మబాబు తోపాటు, లక్ష్మీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలకు కూకట్‌పల్లి నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు శేరి సతీష్‌రెడ్డి, సీనియర్ నాయకులు గొట్టిముక్కల యశ్వంతరావు, కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. విఘ్నేశ్వరుడి మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించగా, అనంతరం భక్తులకు అన్నదానాన్ని పంపిణీ చేశారు. స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవా కార్యక్రమంలో భాగమయ్యారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు శాలువ కప్పి సతీష్‌రెడ్డిని గౌరవంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ...గణనాధుడి ఆశీస్సులతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొని, ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజా సేవలో భాగంగా ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు మరింత విస్తృతంగా జరగాలని అభిలషించారు

# జోగ్గూడెంలో ముమ్మరంగా పారిశుధ్య కార్యక్రమాలు

**కామేపల్లి, నవభూమి,ఆగష్టు 31 :** కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామం లో పంచాయతీ కార్యదర్శి వత్సవాయి రవికుమార్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది ఆదివారం ముమ్మరంగా క్లోరినేషన్ కార్యక్రమాలను నిర్వహించారు. రహదారులకు ఇరువైపులా బ్లీచింగ్ చల్లారు.వర్షాకాలం దృష్ట్యా మంచినీటి వనరులలో క్లోరినేషన్ నిర్వహించారు. దోమలు వృద్ధి చెందకుండా నిల్వనీటి గుంటలో ఆయిల్ బాల్స్ ను విడుదల చేశారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి వత్సవాయి రవికుమార్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా ప్రజలు తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.తాజా ఆహార పదార్థాలను తీసుకోవాలని కోరారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని స్పష్టం చేశారు.ఆరోగ్యమే మహాభా గ్యం అన్నారు.పరిశుభ్రతను పాటించి వ్యాధుల బారిన పడకుండా ఉండి అభివృద్ధి చెంది ప్రజలు ప్రగతి పథంలో పయనించాలని పిలుపునిచ్చారు.ఎంపీడీవో జీ.రవీందర్, పంచాయతీ స్పెషలాఫీసర్ బి.తారా దేవి సూచన మేరకు నిర్వహించిన ఈ పారిశుద్ధ్య కార్యక్రమాలలో లోకల్ పంప్ ఆపరేటర్ జర్పల హేమ్లా, పంచాయతీ గుమస్తా జర్పల తిలక్,మల్టీ పర్పస్ వర్కర్ జర్పల బాలు, స్థానికులు పాల్గొన్నారు.

# బుజ్జి గణపయ్యలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు పుప్పాల భాస్కర్



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 31:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం లోని వివిధ బస్తీలలోని గణేష్ మండపాలను సందర్శించి పూజ కార్యక్రమంలో పాల్గొన్న డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ జీడిమెట్ల ఎస్సై ప్రేమ్ సాగర్

# గణేష్ ఉత్సవాలలో పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 31:(నవభూమి ప్రతినిధి)-** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ గ్రామంలో, నారాయణరెడ్డి కాలనీ, రీసినా స్పై బాచుపల్లి మారుతి ఎలైట్‌లో ఏర్పాటు చేసిన పలు వినాయకుని పూజ కార్యక్రమంలో కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని ఆకాక్షించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ నరసింహారెడ్డి, ఏ శ్రీనివాస్ రెడ్డి, ఏ మధు రెడ్డి, సత్తిరెడ్డి, జైపాల్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, వర్మ రాజు, రమణారెడ్డి, విజయ్, వరుణ్ శర్మ, కృష్ణారెడ్డి, రమేష్ గౌడ్, శ్రీనివాస్ రావు, మాలాద్రి, ప్రవీణ్, అప్పి రెడ్డి, ఫంగ శ్రీనివాస్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# హరీష్ చెప్పిన అబద్ధాన్ని మళ్లీ మళ్లీ చెబుతున్నారు: శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 31 :** ఆనాడు మంత్రిగా ఉన్న హరీష్ రావు ఈనాటికీ మంత్రిగా ఉన్నట్లుగానే భావిస్తున్నారు. నీరు అందుబాటులో ఉందని చెప్పినా మళ్లీ పరిశీలించాలని లేఖ రాయాల్సిన అవసరం ఏమొచ్చింది? ప్రాజెక్టు నిర్మించుకుంటామని వాదించకుండా.. పేరు మార్చి ఊరు మార్చి దోపిడీకి పాల్పడ్డారు 2014 లో నీరు అందుబాటులో ఉందని చెప్పిన విషయం దాచి 13 మార్చి 2015 న ఉమా భారతి లేఖను పట్టుకుని హరీష్ కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారు విద్యాసాగర్ రావు బతికి ఉంటే వీళ్ల అబద్ధాలు వినలేక అదే కాళేశ్వరంలో దూకి ఆత్మహత్య చేసుకునేవారు మహారాష్ట్ర ప్రభుత్వం తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు కట్టొద్దని ఎప్పుడూ చెప్పలేదు ఎత్తు తగ్గించుకోవాలని మాత్రమే వాళ్లు సూచించారు నిజాం కంటే ధనవంతుడు కావాలన్న దుర్బుద్ధితో కేసీఆర్ ప్రాజెక్టు రీడిజైన్ చేశారు మేడిగడ్డ దగ్గర కట్టాలని కేసీఆర్, హరీష్ ముందే నిర్ణయించుకున్నాక రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీని నియమించారు రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ నివేదిక వారికి అనుకూలంగా లేదని ఆ నివేదికను తొక్కిపెట్టి వాళ్లు అనుకున్న చోట ప్రాజెక్టు కట్టారు వీళ్ల ఉద్దేశమే తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు తరలించడం వీళ్ల ప్రణాళికలకు ఆదిలోనే రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ అడ్డు చెబితే ఆ నివేదికను కనిపించకుండా మాయం చేశారు

# గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 31:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన గణపతి ప్రతిమలను దర్శించిన మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, పెద్దిరెడ్డి సుజాతవాటిలోశ్రీ శుభంకారి దేవాలయం %ం% గణపతి ప్రతిమలను దర్శించుకోవడం జరిగింది. 8వ డివిజన్ ఆదిత్య లాగున్ లో మేకల మధుసూదన్ వారు ఏర్పాటు చేసిన గణపతి ప్రతిమలను దర్శించుకోవడం జరిగింది. డివిజన్ రెడ్డీస్ ఎవెన్యూ లో ఏర్పాటు చేసిన గణపతి ప్రతిమలను దర్శించుకోవడం జరిగింది. 28వ డివిజన్ నిజాంపేట్ గ్రామపంచాయతీ ఏర్పాటు చేసిన గణపతి ప్రతిమలను దర్శించుకోవడం జరిగింది. 11వ డివిజన్ బాలాజీ హిల్స్ కాలనీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి ప్రతిమలను దర్శించుకోవడం జరిగింది. బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ సత్యం హైట్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి ప్రమలను దర్శించుకోవడం జరిగింది. హిల్ కౌంటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి ప్రతిమలను దర్శించుకోవడం జరిగిందినిజాంపేట్ రాజీవ్ గృహకల్ప ఆటో స్టాండ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి ప్రతిమలను దర్శించుకోవడం జరిగింది. 28వ డివిజన్ పార్వతి విల్లాస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి ప్రతిమలను దర్శించుకోవడం జరిగింది7వ డివిజన్ శోభ రెసిడెన్సి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి ప్రతిమలను దర్శించుకోవడం జరిగింది డివిజన్ 191ఎన్టీఆర్ నగర్ టెన్ ఫీట్ గల్లీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి ప్రతిమలను దర్శించుకోవడం జరిగిందివ డివిజన్ 191ఎన్టీఆర్ నగర్ రోడ్ నెంబర్-8ఎ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి ప్రతిమలను దర్శించుకోవడం జరిగింది డివిజన్ 191ఎన్టీఆర్ నగర్ త్రి గల్లీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి ప్రతిమలను దర్శించుకోవడం జరిగిందివ డివిజన్ 191ఎన్టీఆర్ నగర్ 7 స్టార్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి ప్రతిమలను దర్శించుకోవడం జరిగింది. అనంతరం వివిధ డివిజన్లలో కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని గణనాథుని అన్నప్రసాదాన్ని స్వీకరించిన మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ గారు, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు, అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు,గణేష్ ఉత్సవ్ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# వామపక్ష ఉద్యమానికి- సిపిఎం పార్టీకి

## సలీమ్ మృతి తీరని లోటు: సిపిఎం జిల్లా అధ్యక్షులు : పి సత్యం





**కుత్బుల్లాపూర్- ఆగష్టు 31:(నవభూమి ప్రతినిధి)** గాజులరామారం డివిజన్ పార్టీ శాఖ మాజీ కార్యదర్శి కామ్రేడ్ సలీం సంస్మరణ సభ రోడా మేస్త్రి నగర్ బి భగత్ సింగ్ విగ్రహం దగ్గర ఉదయం 10 గంటలకు పార్టీ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభలో పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్, పి సత్యం పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ సలీం 1988 నుండి కుత్బుల్లాపూర్ ప్రాంతంలో పార్టీ విస్తరణ కోసం ప్రజా సంఘాల నిర్మాణం కోసం ఎంతో కృషి చేశారని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పేదల ఇళ్ల స్థలాల కోసపోలీసుల లాఠీలను సైతం లెక్కచేయకుండా ముందు వరుసలో ఉండి పోరాడిన నాయకుడని అలాంటి నాయకున్ని కోల్పోవడం వామపక్ష ఉద్యమానికి ప్రధానంగా సిపిఎం పార్టీకి ఈ ప్రాంతంలో తీరని లోటు, అని ఆయన పార్టీ కోసం పని చేస్తూనే తన కుటుంబ సభ్యులందరినీ పార్టీలోకి తీసుకొచ్చిన త్యాగధనుడు సలీం అని తన పనితో పాటు పార్టీ పని కూడా ఇంటి పని లాగా భావించి పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపులో పాల్గొనేవాడని అన్నారు పార్టీ జిల్లా కమిటబానికి ఎల్లవేళల అండదండగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బి లింగస్వామి మండల కమిటీ సభ్యులు బి సత్యం, పసుల అంజయ్య, రావుల స్వాతి, కామ్రేడ్ సలీం కుమారులు కామ్రేడ్ జాకీర్ హుస్సేన్ ,కామ్రేడ్ ఆరిఫ్ పార్టీ నాయకులు శంకర్ టీవీఎస్ రమణ లక్ష్మి , ముక్తార్ లక్ష్మణరావు, ఖలీల్ పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం





**మేడ్చల్- ఆగస్టు 31:(నవభూమి ప్రతినిధి )** ప్రధాని నరేంద్ర మోదీ, ఆయన తల్లి గురించి కాంగ్రెస్ కార్యకర్తలు అసభ్య నినాదాలు చేయడాన్ని నిరసిస్తూ గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధ్యక్షులు కావేరి శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు పట్లోల విక్రమ్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఇటీవల బీహార్‌లో రాహుల్ గాంధీ నిర్వహించిన కాంగ్రెస్ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ ఆయన తల్లి గురించి అసభ్యకర నినాదాలు వినిపించబడ్డాయని ఆరోపించారు. ఇది వ్యక్తిగత అవమానం మాత్రమే కాకుండా, భారతీయ సంస్కృతిలో తల్లిని గౌరవించే విలువలకు అవమానమని అయన పేర్కొన్నారు. ఈ ఘటన కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శన మన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, అమరం సరస్వతి, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఉషిగారి శ్రీనివాస్ ముదిరాజ్, మున్సిపల్ ప్రధానకార్యదర్శి చింతలపూడి రామారావు, ఉపాధ్యక్షులు వసంత్ రెడ్డి, మలిగే శ్రీకాంత్, మహిళా మోర్చా అధ్యక్షురాలు బట్టికడి నవనీత, యువమోర్చ అధ్యక్షులు విక్రమ్, సుంకు నవీన్, అరుణ్, వినోద్, శాంతాన్ రెడ్డి గణేష్, ప్రదీప్, అనుదీప్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి జిల్లా నాయకులు భరత్ సింహ్మారెడ్డి





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 31:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గ పరిధిలోని ఎం.ఎన్.రెడ్డి నగర్,ఎం.ఎన్.రెడ్డి నగర్హనుమాన్ టెంపుల్), బీరప్ప నగర్,భూమి రెడ్డి కాలనీ, బిహెఇఎల్ విస్తా కాలనీ,రామ రాజు నగర్,కుత్బుల్లాపూర్ గ్రామం,ట్రీనిటీ అపార్ట్మెంట్,ఫస్ట్ ఎవెన్యూ కాలనీ,గణేష్ హౌసింగ్ కాలనీ,మహా నగర్ లలో వివిధ కాలనీల సభ్యులు ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాదుడిని దర్శించుకున్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి.

# వినాయకుని ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సిఐ గడ్డం మల్లేష్



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 31:(నవభూమి ప్రతినిధి)** చోటా లాల్ బాగ్ చా రాజా అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న:. సిఐ గౌడ్డం మల్లేష 129 డివిజన్ కోశాధికారి వెంకీ నేత. తరపున ధన్యవాదములు తెలిపారు

# తెలుగు గోల్డ్ నుంచి జూబ్లీ సెలబ్రేషన్స్‌లో మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**మేడ్చల్ - ఆగష్టు 31:(నవభూమి ప్రతినిధి)** సింగపూర్ తెలుగు సమాజం ఆధ్వర్యంలో జరుగుతున్న గోల్డెన్ జూబ్లీ సెలెబ్రేషన్స్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు మేడ్చల్ శాసనసభ్యులు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం శిబిరాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

## ■ నిరుపేద విద్యార్థులకు 50వేలరూపాయలు అందజేత

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 31:(నవభూమి ప్రతినిధి)** సంజయ్ గాంధీనగర్ లో సాయి గణేష్ మహారాజ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 50 మందితో రక్తదాన శిబిరం నిరుపేద విద్యార్థులకు 50 వేల రూపాయల ఆర్థిక సహాయం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ చేతులమీదిగా అందజేశారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 129 సూరారం డివిజన్, సంజయ్ గాంధీనగర్ లో ఆధ్వర్యంలో 50 మందితో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు, 10 మంది నిరుపేద విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ చేతుల మీదిగా 50 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది..అనంతరం రక్తదానం చేసి యువకులను అభినందించారు..ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ- వినాయకుడి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నియోజకవర్గం ప్రజలు,యువకులు గణపతి మండపం చుట్టుపక్కల జాగ్రత్త ఉంటూ.. ఆ విగ్నేశ్వరుడికిపూజలుఅందించాలన్నారువిగ్నేశ్వరుడి ఆశీస్సులతో నియోజకవర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారుఈ కార్యక్రమంలో రాములు,కూన రాఘవేందర్ గౌడ్, పెద్ద అరుణ్ కుమార్, అనిల్



కుమార్, హనుమంతరావు,సింగారయ్య, గోపాల్ రెడ్డి , పున్నారెడ్డి , రాములు కుమార, జైపాల్ రెడ్డి,రాజ కుమార్ , అనిల్ కుమార్,రాజశేఖర్ , అనిల్, హరి, సత్యనారాయణ, గిరి, డాక్టర్ అజయ్, వీర మణికంఠ, సాయి, వినోద్ , సతీష్ రెడ్డి , ప్రకాశ్ రెడ్డి , వివేక్ , కార్తీక్, లక్ష్మి నర్సింహా రెడ్డి గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# వినాయక నవరాత్రి ఉత్సవాలు





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 31:(నవభూమి ప్రతినిధి)-** నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గంలోని సంజయ్ గాంధీనగర్, చిత్తరమ్మ దేవి నగర్, సాంబశివ నగర్, సాంస్కృతి ఎంక్లేవ్, బాచుపల్లి సాయి అనురాగ్ కాలనీలో ముఖ్యతిథిగా పాల్గొన్నారు సకుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలలోభాగంగాగాజులరామారం డివిజన్ చిత్తరమ్మ దేవి నగర్, సాంబశివ నగర్, సాంస్కృతి ఎంక్లేవ్, సూరారం డివిజన్ సంజయ్ గాంధీనగర్, బాచుపల్లి లోని సాయి అనురాగ్ కాలనీలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గణపతి మండపల వద్దకు వెళ్లి ఆ గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు..అనంతరం విఘ్నేశ్వరుడి సన్నిహిదిలో ఏర్పాటు చేసిన అన్నదానం, రక్తదానం కార్యక్రమాలలో పాల్గొన్నారు..హఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నియోజకవర్గం ప్రజలు,భక్తులు, యువకులు గణపతి మండపం చుట్టుప్రక్కల జాగ్రత్తగా ఉంటూ.. ఆ గణనాథుడికి ప్రత్యేక పూజలు అందించాలని కోరారు.. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో నియోజకవర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో గణపతి మండపం అసోసియేషన్ సభ్యులు, యూత్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు, స్థానికులతో పాటు తదితరులు పాల్గొన్నారు

# నరేంద్ర మోదీ మన్‌కీ బాత్

## కార్యక్రమాన్ని వీక్షించిన కొంపల్లి బీజేపీ నాయకులు

**కుత్బుల్లాపూర్ -ఆగష్టు31:(నవభూమి ప్రతినిధి)** దేశ ప్రజలను ఉద్దేశించి భారత ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడే మన్ కీ బాత్ కార్యక్రమం 125 ఎపిసోడు వివిధ సామాజిక మాధ్యమాలలో ప్రసారమైంది. ఈ మన్ కీ బాత్ కార్యక్రమంలో మోదీ క్రీడా రంగంలో కీలక ప్రయోగాలు, మారుమూల ప్రాంతాల క్రీడాకారులకు ప్రోత్సాహం, వోకల్ ఫర్ లోకల్ స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహం, ప్రకృతి విపత్తుల సమయంలో సహనం మరియు విపత్తు నిర్వహణ చర్యలు, వినాయక ఇతర పండుగలు మరియు తెలంగాణ విమోచన దినోత్సవం ఆపరేషన్ పోలో గురించి ప్రస్తావిస్తూ వాటిలో విజయాలను మరియు వాటి యొక్క విషయాలను క్లుప్తంగా తెలిపారు. ఈ మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షించిన వారిలో కొంపల్లి పట్టణ అధ్యక్షులు పెద్దబుద్దుల సతీష్ సాగర్, జిల్లా ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధి సరిత రావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు జనార్ధన్ రెడ్డి మరియు అసెంబ్లీ



కోకన్వినర్ శివాజీ రాజు కొంపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి మధు, కోశాధికారి ఉప్పరి మహేందర్, కార్యదర్శి మురళి కృష్ణ తదితరులు ఉన్నారు

# పెద్దమ్మ తల్లిని అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు

**పాల్వంచ టౌన్ ఆగష్టు 31 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండి పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండే కాక ఇతర జిల్లాల నుండి భక్తులు అత్యధిక సంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అదేవిధంగా దేవాలయ ఆవరణములోని శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామివారికి అభిషేకము నిర్వహించారు. అన్నప్రా శనలు, వాహన పూజలు,తలనీలాలు, అమ్మవారికి ఒడి బియ్యం,చీరలు, కనుములు,తదితర మొక్కులను చెల్లించుకుని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదములనుస్వీకరించారు.

# అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జనం

## ■ ఎఫ్‌వైఎన్ ఫ్రెండ్స్ యూత్ నాగారం ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నిమజ్జనం





**నాగారం, ఆగస్టు 31,(నవభూమి న్యూస్):** టీమ్ ఎఫ్ వై ఎన్ (ఫ్రెండ్స్ యూత్ నాగారం ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. వినాయకుడి ఉత్సవాలలో భాగంగా అంగరంగ వైభవంగా వివిధ రకాల విన్యాసాలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు లడ్డూ వేలం పాటను అద్భుత విశేషాలతో గణేష్ నిమజ్జనం ఉత్సవంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ గణేష్ ఉత్సవాలను కాశీ నుంచి ప్రత్యేకంగా వచ్చిన బృందం గంగా హారతిని నిర్వహించడం ఈ కార్యక్రమానికి మరింత వైభవం చేకూర్చిందనీ,లడ్డూ వేలంపాటలో పాల్గొన్న ముఖ్యమైన ఫలితాలు ఇలా ఉన్నాయి:

ప్రథమ లడ్డూను అనఘ ఇంజనీర్,రూ. 2,70,000/- కి కైవసం చేసుకున్నారు.



ద్వితీయ లడ్డూ సాయిల్ గ్రూప్ రూ. 1,45,000/- కి సొంతం చేసుకున్నారు.

తృతీయ లడ్డూ నౌముల చంద్రు రెడ్డి రూ. 1,10,000/- కి విజయవంతంగా అదృష్టాన్ని దక్కించుకున్నారు.

ఈ నిమజ్జనోత్సవం సందర్భంగా గణపతి బప్పా మోరియా నినాదాలతో ఊరంతా ఆనందోత్సాహాలతో మార్మోగింది.

ఈ ఘన విజయానికి కారకులైన ప్రతి ఒక్కరికి, ప్రజలకు, యువతకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ వచ్చే ఏడాది ఇంతకు మించి మరింత హైలైట్స్‌తో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకుందామని తెలిపారు.

# పార్కు స్థలాన్ని కాపాడిన ఆకుల సతీష్‌కు ధన్యవాదాలు





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 31:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ బృందావన్ కాలనీలో 23 గుంటల పార్క్ స్థలాన్ని కబ్జాల నుంచి కాపాడి ఈరోజు మళ్ళీ వినాయక చవితి నిర్వహించుకోవడానికి తోడ్పడిన ఆకుల సతీష్ ధన్యవాదాలు.9 సంవత్సరాలు అధికారంలో ఉండి పార్కు స్థలం చేయిస్తానని పైసా కూడా కేటాయించకుండా కబ్జా అయితే పట్టించుకోని ఎమ్మెల్యే కార్పొరేటర్ కాలనీ ప్రజలకు ఇచ్చిన హామీ మోసం చేసింది నిజం కాదా? గత నెలలో పార్క్ స్థలంలో ఆట సామాగ్రి తొలగించి , పార్క్ స్థలం కబ్జా చేసుకుంటుంటే కాపాడింది హైడ్రా ఆకుల సతీష్ ఆ డివిజన్ కార్పొరేటర్ ఎందుకు పట్టించుకోలేదు. గణేష్ దయతో పార్కు కాపాడి వినాయక చవితి ఉత్సవాలు చేయడం సాధ్యమైంది

# నరేంద్రమోడీ మాతృమూర్తిపై చేసిన వాఖ్యలకు నిరసనగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిజెపి నాయకులు

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 31:(నవభూమి ప్రతినిధి)** ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తి పై కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్నం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజుల రామారాం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి హాజరవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాజులరామారం డివిజన్ అధ్యక్షుడు సాయినాథ్ నేత, ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ , యువ మోర్చా ఉపాధ్యక్షులు జయప్రకాశ్ రెడ్డి ,జిల్లా కార్యవర్గ సభ్యులు సునీల్ పాటిల్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు నరేష్ గౌడ్, భరత్ కుమార్, శారద, లక్ష్మణ్,శ్రీధర్, వీరాచారి,శ్రీనివాస్పటేల్,సతీష్,శ్యామల,సంతోష్ రెడ్డి గట్టు సంతోష్ గోండ మరియు మార్వాడి సంఘ నాయకులు పాల్గొనడం జరిగింది

# గణనాథులను దర్శించుకున్న దుండిగల్ మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 31:(నవభూమి ప్రతినిధి)** వినాయక చవితి ఉత్సవాల భాగంగా ఈరోజుదుండిగల్ మున్సిపల్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో వివిధ కాలనీల సభ్యులు, పలు అసోసియేషన్ సభ్యులు వారు ఏర్పాటు చేసిన గణనాథులని దర్శించుకున్న దుండిగల్ మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా వారు మండపాలలో గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గండిమైసమ్మలోని గాయత్రి నగర్ లో కాలనీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ మహేందర్ యాదవ్ గారితో కలిసి ప్రారంభించారు. మాట్లాడుతూ ప్రజలందరిపై ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి అని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు అర్కల అనంత స్వామి, షమీర్పేట్ హనుమంత్ రావు, జక్కుల శ్రీనివాస్ యాదవ్, ప్యాక్స్ డైరెక్టర్ జీతయ్య, మరియు నాయకులు, కాలనీల సభ్యులు, అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# నవ భారత నిర్మాణ సమితి ఆత్మీయ సమావేశం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 31 :** యువత వివక్ష, అణిచివేతకు గురికాకుండా బాసటగా నిలిచేందుకే నవ భారత నిర్మాణ సమితి లక్ష్యమని నవ భారత నిర్మాణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజేష్ బాలస్వామి, వ్యవస్థాపక సభ్యులు పగడాల మహేష్ అన్నారు. ప్రజా సమస్యలపై అవగాహన పెంచుకొని, యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ యువత ధైర్యంగా ముందుకు వచ్చి , మీరు కోరుకొనే సమాజ నిర్మాణానికి పాటుపడాలని సూచించారు. సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా నిలబడే యువతకు నవ భారత నిర్మాణ సమితి అండగా ఉంటుందన్నారు. దేశంలో రాజకీయ పార్టీలు ప్రజలను ఓటు బ్యాంకు గానే చూస్తున్నాయి తప్ప వారి అవసరాలను తీర్చేందుకు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు.దేశాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తూ అందరికి సమానమైన అవకాశాలు హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. రాజకీయాల్లో పెద్ద ఎత్తున యువతని భాగస్వామ్యం చేయాలని సమావేశంలో తీర్మానించినట్టు తెలిపారు. నవ భారత నిర్మాణ సమితి రాష్ట్రంలో అతి పెద్ద యవజన సంఘంగా ఎదగబోతుందని ఆశాభావం వ్యక్తంచేశారు సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అడ్వకేట్ దామోదర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నీ యువత ఏకతాటిపైకి వచ్చి రాజకీయంగా ముందుకు సాగాలన్నారు. మా సంస్థ భవిష్యత్లో అనేక కార్యక్రమాలు నిర్వించనున్నట్లు తెలిపారు, రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చిన అందులో పోటీ చేయాలని కోరారు, ఈ సమావేశం లో రఫీ ,విష్ణు , విజయ ఆనంద,వినోద్,రాజేష్, అజయ్, నవీన్,మహేష్ ,కృష్ణ, రాష్ట్ర కమిటీ, తదితరులు పాల్గొన్నారు

# నగరంలో తొలి మహిళా-కేంద్రీకృత

## ల్యాబ్-గ్రోన్ డైమండ్ షోరూమ్ 'ఎవర్‌లూమ్' గ్రాండ్ ఓపెనింగ్



**హైదరాబాద్, ఆగస్టు 31( నవభూమి) :** నగరంలోని పంజాగుట్టలో ఎవర్‌లూమ్ ల్యాబ్-గ్రోన్ డైమండ్స్ తన తొలి మహిళా-కేంద్రీకృత షోరూమ్‌ను ఘనంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నటి పూనమ్ కౌర్ మరియు వీ-హబ్ సీఈఓ సీతా పల్లచోల ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఎవర్‌లూమ్ తీసుకొచ్చిన వినూత్న ఆలోచనను అభినందిస్తూ, ఎథికల్ ల్యాబ్-గ్రోన్ డైమండ్స్ విలాసానికి కొత్త మైలురాయిగా నిలుస్తాయని పేర్కొన్నారు. నివేదిత సోమ, ఇషితా తయాల్, డా. అముల్య రావులు కలిసి ఎవర్‌లూమ్ బ్రాండ్‌ను ఒక ప్రత్యేక విజన్‌తో స్థాపించారు. జెమ్ జ్యువెలరీ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ దక్షిణ మండల ప్రాంతీయ చైర్మన్ మహేందర్ తయాల్ సహకారంతో, హైదరాబాద్ మార్కెట్లో తొలి మహిళా-కేంద్రీకృత ల్యాబ్-గ్రోన్ డైమండ్ షోరూమ్‌గా ఎవర్‌లూమ్‌ను తీసుకువచ్చినట్లు స్థాపకులు తెలిపారు. ఎవర్‌లూమ్ స్థాపకులు మాట్లాడుతూ, పర్యావరణానికి అనుకూలంగా, సులభంగా అందుబాటులో ఉండే, వివాదరహిత వజ్రాలతో ఆభరణాల ప్రేమికులకు కొత్త అనుభవాన్ని అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. 20కి పైగా వజ్రాల కట్‌లు, సాంప్రదాయ డిజైన్ల నుండి ఆధునిక సమకాలీన డిజైన్ల వరకు విస్తృతమైన కలెక్షన్లను షోరూమ్‌లో అందుబాటులో ఉంచామని చెప్పారు. ప్రతి ఆభరణం ఒక ప్రత్యేక కథను చెప్పేలా డిజైన్ చేయబడిందని, అత్యాధునిక సాంకేతికతతో ఎలాంటి లోపాలు లేని, కలకాలం నిలిచిపోయే ఆభరణాలను ఎవర్‌లూమ్ అందిస్తుందని హామీ ఇచ్చారు. నగరంలోని ఆభరణాల ప్రియులకు ఎవర్‌లూమ్ ఒక ప్రత్యేక గమ్యస్థానంగా నిలుస్తుందని నిర్వాహకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

## మన్‌కి బాత్‌ను వీక్షిస్తున్న కుత్బుల్లాపూర్ బిజెపి నాయకులు



**కుత్బుల్లాపూర్ -ఆగష్టు31:(నవభూమి ప్రతినిధి)-** నియోజకవర్గ గాజుల రామారం డివిజన్లోని చైతన్య నగర్ కాలనీ కోశాధికారి అభిషేక్ సగృహంలో ప్రధాని నరేంద్ర మోడీ మన్ కి బాత్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొనడం జరిగింది. పార్టీ నాయకులు కాలనీ అధ్యక్షులు కాలనీ సభ్యులు అందరూ కలిసి ఈ కార్యక్రమానికి వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, జిల్లా కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు సునీల్ పాటిల్, సీనియర్ నాయకులు నరేష్ గౌడ్, సత్యనారాయణ, భరత్ కుమార్,వీరాచారి, శ్రీనివాస్ పటేల్ మరికొందరు నాయకులు పాల్గొనడం జరిగింది.

## విఘ్నేశ్వరుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 31:(నవభూమి ప్రతినిధి)** మాజీ మేయర్ నీలా గోపాల్ రెడ్డి ,సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా నిజాంపేట్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వినాయక యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.అనంతరం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,సీనియర్ నాయకులు కొలన్ లీడర్ నరసింహ రెడ్డి,మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్,రవి కాంత్,ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, నాగరాజ్ యాదవ్,తలారి సాయి ముదిరాజ్, నిజాంపేట్ గ్రామ పెద్దలు, సీనియర్ నాయకులు,యువ నాయకులు, యూత్ అసోసియేషన్ సభ్యులు ఇతర ముఖ్యులు పాల్గొన్నారు





సింగపూర్ తెలుగు సమాజం ఆధ్వర్యంలో జరుగుతున్న గోల్డెన్ జూబ్లీ సెలెబ్రేషన్స్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు మేడ్చల్ శాసనసభ్యులు మల్లారెడ్డి

# భారతరత్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

- భారత కార్మికుల తలరాతలు మార్చిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్
- ఆర్టీసీ బహుజన కార్మికుల ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్









**అల్వాల్, కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి , ఆగష్టు 31:** భారతరత్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నవభారత నిర్మాత 140 కోట్ల భారత ప్రజల తలరాతలు మార్చిన మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆర్టీసీ బహుజన కార్మిక విభాగం ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్ కొనియాడారు. ఆదివారం తార్నాక చింతల్ బస్తిలో గల విగ్రహానికి 218 వ వారం ఆదివారం జ్ఞాన పూలమాల వేస్తూ ఆయన ఆశీర్వాదం తీసుకుంటూ నివాళులర్పించడం జరుగుతుంది చెప్పారు. భారతదేశంలోని శ్రామిక వర్గానికి మహిళల హక్కుల కోసం చేసిన సేవలను ఎన్నటికీ మరచిపోలేనివని సురేష్ తెలిపారు . జ్ఞానమాల కార్యక్రమం నిర్వహణ వల్ల యువకులు విద్యావంతులు చైతన్యం తీసుకురావడానికి కృషి చేస్తున్నామని చెప్పారు.

ఇది 218 వ వారం ఈ యొక్క కార్యక్రమం లో తార్నాక చింతల్ బస్తి అధ్యక్షులు ఎం రాజయ్య

ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్ ఉపాధ్యక్షులు ఎం లక్ష్మణ్ కార్యదర్శిటి. హరిబాబుటి.టి లక్ష్మణ్ ఎం.డి. సర్ బై వి మల్లేష్ బర్ల రమేష్‌లు కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

**ఆనంద్ బాగ్ చౌరస్తాలో 207వ వారు జ్ఞానమాల**

ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ప్రతి వారం పూలమాలా కార్యక్రమం సందర్భంగా ఆదివారం కూడా ఆనందబాగ్ %ఇ% రోడ్ మల్కాజ్గిరి అంబేద్కరిస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదివారం 207 వ వారం పూలమాల కార్యక్రమం గొప్పగా నిర్వహించారు. ప్రపంచ మేధావీ, మన రాజ్యాంగ రచయిత భారత రత్నా డా బాబా సాహెబ్ అంబేద్కర్ సేవలను కొనియాడారు కార్యక్రమంలో అంబేద్కరికారిటీస్ లు అడ్వకేట్ వెంకటేష్ , కలిపాక రామ్ మోహన్ ,రాజయ్య , సద్గుణ , రమేష్ , ప్రసాద్ బాబు ( డాలర్), మరియు నాయక్ పాల్గొన్నారు

**యాప్రాల్ లో 87వ వారం జ్ఞానమాల**

ఆదివారము యాప్రాల్ అంబేద్కర్ సంఘము ఆధ్వర్యంలో 87 వ జ్ఞానమాల కార్యక్రమము విజయవంతంగా సాగింది ఈ కార్యక్రమంలో సంఘ వ్యవస్థాపక మాజీ జనరల్ సెక్రటరీ నర్సింగరావు స్టీరింగ్ కమిటీ సభ్యులు మాజీ సెక్రటరీ బుర్కా కృష్ణ, ఎం యాదగిరి స్మశాన వాటిక చైర్మన్ ఆలూరి రామచందర్, సంఘ అధ్యక్షుడు చిర్ర మహేష్ కుమార్ మాజీ ట్రెజరర్ కే బాలయ్య ఇన్చార్జి ట్రెజరర్ పెగుడా ప్రవీణ్ కుమార్ సీనియర్ సభ్యులు మాణిక్ రాజ్, సూర్య కుమార్, మాల రాజు, గాలం కృష్ణ, కాంగ్రెస్ నాయకుడు గోకుల్ కుమార్ , ఎర్రోళ్ల మహేష్ కుమార్ దుంపల నర్సింగ్ రావు ఆకుల శివకుమార్, గాలం శ్రీహరి ,మహిళా నాయకురాలు గాలం శ్రీలత, మరియు కింది బస్తీ యువకులు అందరూ పాల్గొని జ్ఞానమాల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు వారందరికీ అంబేద్కర్ సంఘము తరపున ధన్యవాదములు తెలిలి పారు.

**కౌకూర్‌లో 84వ వారం జ్ఞానమాల కార్యక్రమం**

అల్వాల్ మున్సిపల్ సర్కిల్ పరిధిలోని 133 డివిజన్ కౌకూర్ గ్రామంలో జై భీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్ వారి ఆధ్వర్యంలో ఆదివారం 84 వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో (జేబీఎస్) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి బాల్ నరసింహ పేరుపల్లి రాజేష్. డివిల్ సర్వీస్

మహనీయులకు పూలమాలంకరణ చేయగా. మహిళా అంబేద్కర్ వాదులు శ్రీమతి జక్కుల భాగ్యమ్మ. డీ జయమ్మ. తుమ్మల నర్సింగరావు. వై రవి. మొదలగువారు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని మహనీయులకు జై భీమ్ నినాదాలతో ఘనంగా నివాళులర్పించారు.

# బాపూజీ నగర్లో గణపతి ఉత్సవాలు

- ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ సుభాష్ నాయక్



**మేడిపల్లి, నవభూమి, ఆగష్టు31-** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాపూజీ నగర్ కాలనీలో గణపతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ సుభాష్ నాయక్, సీనియర్ నాయకులు కాటపాక కుమార్, కాలనీ అధ్యక్షుడు బాల్దె వెంకటేష్, బండారి యాదగిరిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదానం నిర్వహించి భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా సుభాష్ నాయక్ మాట్లాడుతూ కాలనీవాసులందరు భక్తితో పాటు ఐక్యమత్యాన్ని చాటడం అభినందించదగిన విషయమన్నారు. ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించి మమ్మల్ని ఆహ్వానించడం చాల సంతోషంగా ఉందని, ఇలాగే మన సంస్కృతి సంప్రదాయాలను పిల్లలకు అలవాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రదాన కార్యదర్శి రాజయ్య, కోశాదికారి కన్నె ఉపెందర్, ఉపాధ్యక్షుడు కిష్టయ్య, కాలనీ వాసులు ననుబోతు రాము యాదవ్, జూపల్లి యాదగిరి,సామల రఘు, శ్రీరాముల బాబు, కాటి ఆంజనేయులు, బండారి యాదగిరి, అనిత, జి.రమేష్, విష్ణు, నిమ్మల మల్లేష్, సయ్యద్, శ్యామల్ కుమార్, రాము నాయక్, విష్ణు, యాదమ్మ, చిక్కుడు లక్ష్మీ, కన్నె మానస, నవనీత, వసంత, మౌనిక, లావణ్య, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతనం, ఉద్యోగ భద్రత కోసం పోరాడుదాం

**కారేపల్లి, నవభూమి , ఆగష్టు 31:** పల్లెలో పారిశుధ్యం పనులతో ప్రజలను రోగాల బారి నుండి కాపాడుతున్న పంచాయతీ కార్మికులతో ప్రభుత్వాలు వెట్టిచారికి చేయించుకుంటున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. ఆదివారం కారేపల్లిలోని భాగం రామనర్సయ్య భవన్‌లో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్(సీఐటీయు) కారేపల్లి మండల మహాసభ జరిగింది. ఈసభలో కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకవచ్చి మల్టీపర్పస్ విధానం కార్మికులను కాలరాసేదిగా ఉందన్నారు.

# లయోలా పాఠశాలలో తహసిల్ కార్యాలయం ఏర్పాటు పట్ల కాలనీవాసుల నిరసన







**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, ఆగస్టు 31:** అల్వాల్ మున్సిపల్ పరిధిలోని ఫాదర్ బాలయ్య హుడా లేఔట్ కాలనీలో పాటు కోసం కేటాయించిన స్థలంలో అప్పటి బిల్డర్లు లయోలా పాఠశాల పేరు మీద పాఠశాల ఏర్పాటు చేశారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే అంశమై సంబంధిత పాఠశాల స్థలాన్ని లేఅవుట్ నిబంధనల ప్రకారం తమ కాలనీకి కేటాయించాలని కోర్టులో కేసు నడుస్తుంది. ఇదే సమయంలో సంబంధిత పాఠశాల ప్రాంతాన్ని అల్వాల్ మున్సిపల్ కార్యాలయానికి కేటాయిస్తామని వస్తున్న వార్తలు కాలనీవాసులు నిరసన వ్యక్తం చేశారు. ఫాదర్ బాలయ్య నగర్ లో హుడ లేఔట్ ప్రకారం 460 ఫ్లాట్స్ కోసం 19 వందల గజాల స్థలము పార్క్ కోసం వదిలి పెట్టారని కొన్ని రోజుల తర్వాత అందులో లయోలా పబ్లిక్ స్కూలు ఏర్పాటు చేశారని ఆనాటి నుంచి అనగా 2011 నుంచి సమస్యపై కోర్టులో కేసు నడుస్తుంది అని కాలనీవాసులు తెలియపరిచారు. ఉన్నట్టుండి ఎమ్మార్వో ఆఫీస్ కోసం స్థల సేకరణలో భాగంగా తమ పార్కు స్థలాన్ని ఆక్రమించడం చూసి దిగ్భ్రాంతికి గురయ్యారు కాలనీవాసులు తెలిపారు. మా పార్కు స్థలమును మా కాలనీ కి కేటాయించి న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఆర్నాల్డ్ జార్జ్ నిఖిల్ చిన్నపురెడ్డి డేవిడ్ అలెగ్జాండర్ స్మిత డాక్టర్ శ్రీనిధి కాలనీవాసులు పిల్లలు పాల్గొన్నారు

# సారధిలో ఉద్యోగాలు కల్పించండి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 31 :** తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి అభ్యుదయ చిరంజీవి తెలంగాణ ఉద్యమ కళాకారులకు సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి అభ్యుదయ చిరంజీవి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రెండవ రోజు నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ....... గత బిఆర్ఎస్ ప్రభుత్వం సాంస్కృతిక సారధిలో 550 మంది కళాకారులకు ఉద్యోగాలు ఇచ్చి,తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన తెలంగాణ ఉద్యమ కళాకారులను విస్మరించింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా ఎన్నికల మేనిఫెస్టోలో కళాకారులకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఉద్యోగాల భర్తీ ఆలస్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇకనైనా సాంస్కృతిక సారధి చైర్పర్సన్ డాక్టర్ వెన్నెల సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి నిజమైన ఉద్యమ కళాకారులకు ఉద్యోగాలు ఇవ్వాలని,లేనిపక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో పాముల కృష్ణయ్య కంకణాల అంజి ఇరుగు వెంకన్న జల్లా సువర్ణ నెమ్మాది రమణ కంచి సరిత కుంచం లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలను సందర్శించిన మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్ జగదీష్ గౌడ్ ఆదివారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక శోభాయాత్ర లను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఎలాంటి ఉద్రిక్తతలకు లోను కాకుండా అహల్లాద కరంగా జరుపుకోవాలని జగదీష్ గౌడ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండపాల నిర్వాహకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాయకులు సొంటిరెడ్డి పునారెడ్డి



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 31: నవభూమి ప్రతినిధి)** (నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారంలో గల వివిధ కాలనీలలో గణేష్ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు నిన్న రాత్రి జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. పున్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని దేవుని కోరుకోవడం జరిగినది. తగు జాగ్రత్తలు తీసుకుంటూ నిమజ్జనం చేసుకొన వలసిందిగా సూచించడం జరిగినదిలి .ఈ కార్యక్రమంలో బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు హర్భజన్ సింగ్ అన్వర్ శ్రీనివాస్ గౌడ్ కాలనీ కమిటీ సభ్యులు కాలనీ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# గణనాథున్ని ఆశీస్సులు అందరిపై ఉండాలి



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 31:(నవభూమి ప్రతినిధి)** సుభాష్ నగర్ డివిజన్ ఎస్ఆర్ నాయక్ నగర్ మోడీ అపార్ట్మెంట్స్ అసోసియేషన్లు ఆహ్వానం మేరకు గణేష్ నవరాత్రుల్లో భాగంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే రాజు మరియు సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ రాష్ట్ర బిఆర్నా ఎస్వీ యకులు మన్నే గుణేష్ ముదిరాజ్ మాజీ ప్రెసిడెంట్ ఆలూరు వెంకట శేషాచారి పివీ భాస్కర్ రెడ్డి హరిబాబు యాదవ్ మోడీ అపార్ట్మెంట్స్ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు నాయకులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీని గెలిపించుకోండి: కేఏపాల్



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 31 :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో లక్షకు పైగా నిరుద్యోగులు ఉన్నారని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కేఏ పాల్ అన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం రిపోర్టర్లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రజాశాంతి పార్టీని గెలిపించుకుంటే నియోజకవర్గంలో ఉన్న సమస్యలను వంద రోజులలోగా పరిష్కరిస్తామన్నారు. చదువుకున్న యువత, ఉద్యోగాలు చేస్తున్న ప్రజలందరూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం అన్నారు. ఒకవైపు టిఆర్ఎస్, మరోవైపు బిజెపి, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రజల అభివృద్ధిని మరచి వారి ప్రయోజనాల కోసం ఆటా లాడుతున్నారన్నారని మీడియా ద్వారా తెలిపారు.

# గణనాథులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కొలను హనుమంత్ రెడ్డి తదితరులు



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 31:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, లీడర్ నరసింహ రెడ్డిన ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి నిజాంపేట్ లోని పలు వినాయకుని మండపాలలోనినిజాంపేట్ పాత గ్రామపంచాయతీ వద్ద, జర్నలిస్ట్ కాలనీ మారుతి అలెక్స్ అపార్ట్మెంట్స్ వద్ద కొలన్ నారాయణ రెడ్డి కాలని వద్ద ఘనంగా జరిగిన ప్రత్యేక పూజలో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కాలనీవాసులు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. నిజాంపేట్ లోనిపలు వినాయకుని మండపాలలోని నిజాంపేట్ పాత గ్రామపంచాయతీ వద్ద, జర్నలిస్ట్ కాలనీ మారుతి అలెక్స్ అపార్ట్మెంట్స్ వద్ద మరియు కొలన్ నారాయణ రెడ్డి కాలనీ వద్ద ఘనంగా జరిగిన ప్రత్యేక పూజలో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కాలనీవాసులు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# రక్తదాన శిబిరంలో 100 మంది దాతలు



**మేడ్చల్- ఆగస్టు 31:(నవభూమి ప్రతినిధి)** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లక్కీ ఫ్రెండ్స్ యూత్ హౌసింగ్ బోర్డ్ కాలనీ వారు నిర్వహించిన 24వ సంవత్సర వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది.. ఈ శిబిరాన్ని ఉదయం 10 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించారు. ఇందులో 100 కి పైగా దాతలు పాల్గొని రక్తాన్ని దానం చేశారని నిర్వాహకులు తెలిపారు. రక్త దానం చేసిన ప్రతి ఒక్కదాతకు కమిటీ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో లక్కీ ఫ్రెండ్స్ అధ్యక్షులు రామస్వామి తో పాటు యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు

# చెరువుల వద్ద గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్ వెంకటేశ్ నాయక్







**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 31:(నవభూమి ప్రతినిధి)** గణేష్ నిమజ్జనం లో భాగంగా, కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ మున్సిపల్ స్టాఫ్ అందరికీ సూచనలు ఇవ్వడం జరిగింది, దొమ్మర పోచంపల్లి లోని కుడికుంట చెరువును వద్ద ఏర్పాటుచేసిన భారీ కేట్లు క్రేన్లను పరిశీలించినారు అదేవిధంగా అందరికి సూచనలు ఇవ్వడం జరిగింది, బరంపేట లోని పెద్ద చెరువు వద్ద నిమజ్జన కార్యక్రమాలను పరిశీలించినారు, అదేవిధంగా మల్లంపేటలోని కత్వ చెరువు, దుండిగల్ లోని పెద్ద చెరువు, గాగిలాపూర్ లోని కోతినారు చెరువు , శంభుపూర్ లోని సాకిన్ చెరువు ల వద్ద నిమజ్జనా కార్యక్రమాలను పర్యవేక్షించినారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ బి సురేందర్ నాయక్, వాట్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## భవిత డిఫెన్స్ అకాడమీలో ఘనంగా గణేష్ నిమజ్జనం

**ఏర్రుపాలెం, నవభూమి, ఆగస్టు31:** మండల కేంద్రం ఎర్రుపాలెంలోని భవిత డిఫెన్స్ అకాడమీలో ఆదివారం గణేష్ నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అకాడమీలో ఏర్పాటుచేసిన గత ఐదు రోజులుగా పూజలు అందుకుంటున్న గణేష్ మండపం వద్ద యాజమాన్యం సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.విచ్చేసిన భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి అనంతరం మేళ తాళాలతో గణేశుడిని ఊరేగింపుగా తీసుకువెళ్లి నిమజ్జనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో అకాడమీ అధ్యాపకులు,విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మోడీ తల్లిపై రాహుల్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు బిజెపి నిరసన

**ఎర్రుపాలెం,నవభూమి,ఆగస్టు 31:** బీహార్ లోని పాట్నాలో రాహుల్ గాంధీ అధికార ఓటు యాత్రలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ తల్లిపై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని ఆదివారం మండలబిజెపిపార్టీ ఆధ్వర్యం లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రం ఎర్రుపాలెంలోని రింగు సెంటర్ లో భారతీయ జనతాపార్టీ నాయకులు నరేంద్ర మోడి మాతృమూర్తి పై రాహూల్ గాంధీ మాట్లాడిన అవమానకరమైన మాటల తీరును నిరసిస్తూ మండల భాజపా నాయకులు నిరసన కార్యక్రమంనిర్వహించినినాదాలుచేశారు. ఈ కార్యక్రమంలో మండల భాజపా అధ్యక్షులు కొమ్మినేని కృష్ణారావు, ప్రధాన కార్యదర్శులు కత్తిరవి,లక్కిరెడ్డి కృష్ణారెడ్డి,ఉపాధ్యక్షులు కాలసాని రాంబాబు, పుష్పాల చంద్రమౌళి పాల్గొన్నారు



# మహిళలకు విద్య ఉద్యోగం ఇవ్వక పోతే అన్యాయమన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

■ బిజెపి మహిళా మోర్చా అధ్యక్షులు కొనే మాధవి

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 31:(నవభూమి ప్రతినిధి)** మహిళకు విద్య, ఉద్యోగం, స్వేచ్ఛ ఇవ్వకపోతే అది సమాజానికి అతిపెద్ద అన్యాయం అని చెప్పిన గొప్ప వ్యక్తి, మహిళా స్వాతంత్ర ప్రదాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ -కోనే మాధవి అధ్యక్షురాలు, మహిళా మోర్చా, బిజెపి, ఘట్‌కేసర్ మున్సిపాలిటీప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి 229వవారం నిత్య పూలమాలకార్యక్రమంనిర్వహించబడింది. ఈ రోజు కోనే మాధవి అధ్యక్షురాలు, మహిళా మోర్చా, బి జె పి, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ కొలంబియా యూనివర్సిటీ లో చదివిన అందరిలో విద్యార్థుల్లో డా.బాబాసాహెబ్ అంబెడ్కర్ గారే అగ్రగణ్యుడు అని యూనివర్సిటీ ప్రకటించింది అని తెలియజేసారు, అందుకు చిహ్నంగా అంబెడ్కర్ విగ్రహం కొలంబియా యూనివర్సిటీ లో పెట్టడం జరిగింది అని చెప్పారు. అంబెడ్కర్ 18డిగ్రీస్ చేసారు అందుకే అయన ప్రపంచ మేధావి అయ్యారు అని తెలియజేసారు. చదువుకుంటేనే జ్ఞానం వస్తది, జ్ఞానం వస్తే మన హక్కుల మనం తెలుసుకొని వాటి కోసం పోరాడుతామని చెప్పారు, ప్రపంచం లో అత్యంత విగ్రహాలు బాబాసెహెబ్ అంబెడ్కర్ గారి విగ్రహాలు అని చెప్పారు. అలాగే చదువుకోవాలని కోరిక ఉన్న ప్రతిఒక్కరికి మనం కూడా తోడుపడి చదువు చేపించి జ్ఞానవంతులుగా తాయారు చేసి జ్ఞానవంతమైన సమాజం కోసం పాటుపడాలని చెప్పారు. అందరూ కూడా అంబెడ్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించాలి అని పిలుపునిచ్చారు. ఇలా ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ కి ప్రత్యేకంగాధన్యవాదాలు తెలిపారు. 20 ఆగస్టు 2025 నాటికి శ్రీ నారాయణ జన్మించి 169 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యం.అరుణ్ కుమార్ మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో తిరువనంతపురం సమీపంలోని చెంపజంతి గ్రామంలో మదన్ ఆసన్ మరియు కుట్టియమ్మ గార్ల పుత్రుడు నారాయణ గురు, ఈజవ(గౌడ్) కులానికి చెందిన కుటుంబంలో జన్మించారు. అతనికి 15 ఏళ్లు ఉన్నప్పుడు అతని తల్లి మరణించింది. 21 సంవత్సరాల వయస్సులో అతను వేదాలు, ఉపనిషత్తులు, సంస్కృత సాహిత్యం మరియు తార్కిక వాక్చాతుర్యాన్ని సంస్కృత పండితుడు రామన్ పిళ్లై ఆసన్ దగ్గర నేర్చుకున్నాడు. అతని గ్రామంలో, అతను ఒక



గ్రామ పాఠశాలను ప్రారంభించాడు, అక్కడ అతను స్థానిక పిల్లలకు బోధించాడు, దీని వలన అతనికి నను ఆసన్ అనే పేరు వచ్చింది. ఒక సంవత్సరం తరువాత, అతను కాళియమ్మను వివాహం చేసుకున్నాడు, కానీ త్వరలోనే సామాజిక సంస్కర్తగా తన ప్రజా జీవితాన్ని ప్రారంభించడానికి వివాహం నుండి విడిపోయాడు. ఇంటిని విడిచిపెట్టి, గురు కేరళ మరియు తమిళనాడు గుండా ప్రయాణించాడు, ఈ ప్రయాణాలలో, అతను సామాజిక మరియు మత సంస్కర్త అయిన చట్టంపి స్వామికల్ ని కలుసుకున్న అతను ధ్యానం మరియు యోగా నేర్చుకున్నాడు. అతను మరుత్వమలలోని పిల్లతదం గుహను చేరుకొని అక్కడ అతను ఆశ్రమం ఏర్పాటు చేసి, తదుపరి ఎనిమిది సంవత్సరాలు ధ్యానం మరియు యోగా సాధన చేశాడు.

# కేసీఆర్‌ను టార్గెట్ చేయడం తగదు

**హైదరాబాద్ - ఆగష్టు 31:(నవభూమి ప్రతినిధి)** బిఆర్ఎస్ పార్టీని, కెసిఆర్ ని ఏ విధంగా బద్నాం చేయాలి అనేది లక్ష్యంగా అసెంబ్లీ సమావేశాలను నిర్వహిస్తుంది ఈ ప్రభుత్వం : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వర్షాకాల ప్రత్యేక సమావేశాల్లో భాగంగా ప్రజా సమస్యలను గాలికి వదిలేసి హై కమాండ్ ను ప్రసన్నం చేసుకునే పనిలో ముఖ్యమంత్రి కేరళకు వెళ్లడంపై బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా అసెంబ్లీ పాయింట్ వద్ద వారు మాట్లాడుతూ. ప్రత్యేక సమావేశాలలో అజెండానే లేకుండా రాత్రికి రాత్రి కాళేశ్వరం ప్రాజెక్టుపై పి సి గోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను చర్చించాలంటూ సమావేశాలు నిర్వహించడంపై రాజకీయ దురుద్దేశమే తప్పా ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. రైతులు వరదలు, యూరియాతో ఇబ్బందులు పడుతున్నా ప్రజా సమస్యలపై చర్చించేందుకు మా టిఆర్ఎస్ పార్టీకి చెందిన సభ్యులం అందరం హాజరయ్యాం. సీఎం ఇంకా ముఖ్యమైన చర్చ తో పాటుగా 42% బీసీ రిజర్వేషన్ తో పాటుగా పలు బిల్లులపై చర్చించాల్సిన అవసరం ఉండే. బీసీ గౌస్ కమిషన్ రిపోర్ట్ పై చర్చ ఉందని పీఏసీలో నిర్ణయించారు. ఇంత సీరియస్ చర్చ జరుగుతుంటే సీఎం కే తెలంగాణ ప్రజల ముఖ్యం కాదు, అసెంబ్లీ సమావేశాలు ముఖ్యం కాదు, హై కమాండ్ ని ప్రసన్నం చేసుకోవడమే వారి మొదటి లక్ష్యం. ఢిల్లీలో హైకమాండ్ ను ప్రసన్నం చేసుకోవడమే వారి ప్రథమ కర్తవ్యం. ముఖ్యమంత్రి కుర్చీని కాపాడుకోవడానికే సమయమంతా సరిపోతుంది. ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు, ప్రజా సమస్యలు, జవాబుదారీతనం అనేది రేవంత్ రెడ్డి ఆలోచనలో లేదు, కనపడలేవు, కనపడవు కూడా. మంత్రంగా అసెంబ్లీకి వచ్చి ఐదు సార్లు మాట మార్చి నిన్న మొత్తం కేసీఆర్ పైన, బిఆర్ఎస్ పార్టీ



పైన వేసి ప్రత్యేక విమానంలోకేరళవెళ్లారు. కేసి.వేణుగోపాల్ పుస్తకావిష్కరణ చేస్తుండట, అక్కడకు వెళ్లాడంట. వారిని కలిసేందుకు గాలి మోటార్ కట్టుకొని గాల్లో తిరుగుతున్నాడు. అసెంబ్లీ సమావేశాలు అంటే నిమిషం, నిమిషం ఖర్చుతో కూడుకున్న పని. తెలంగాణ అప్పుల పాలైందని చెప్పే సిఎం ఇంత ఖర్చుతో కూడిన సమావేశాలను వదిలేసి ఖర్చుతో కూడిన చార్టెడ్ ఫ్లైట్ వేసుకుని వెళ్లినాడు హై కమాండ్ ను ప్రసన్నం చేసుకోవడానికి. దీనికి సమాధానం చెప్పాలి సిఎం కాంగ్రెస్ పార్టీ. సమావేశాల ముఖ్య ఉద్దేశం ఏమిటంటే బిఆర్ఎస్ పార్టీని, కెసిఆర్ ని ఏ విధంగా బదనాం చేయాలి అనే ఏకైక లక్ష్యంతో అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తా ఉన్నారు. రాజకీయంగా మమ్మల్ని ఎదుర్కోలేక , ప్రజలు ఇన్ని సమస్యల్లో ఉన్నా అన్నిటినీ పక్కకు పెట్టి రాజకీయ దురుద్దేశంతోనే పీసీ ఘోష్ కమిషన్ పెట్టి మాపై దాడి చేయడానికి తప్పా ఇలాంటి మంచి ఉద్దేశం ప్రభుత్వం దగ్గర లేదనేది స్పష్టంగా అర్థమవుతుంది. ఆత్మ స్తుతి - పరనింద అన్నట్టుగా ఏ విధంగా రాజకీయ నిందలు వేసి, ఏ విధంగా రాజకీయాలు నడుపుకోవాలి అనేదే ప్రభుత్వ ఆలోచన. 42% బీసీ రిజర్వేషన్లపై కెసిఆర్ గురించే ఆగిపోయిందట ఇది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలు పోయినయ్. రిజర్వేషన్లపై షెడ్యూల్ తొమ్మిదిలో పెట్టాలని నిపుణులు, మేము చెబుతా ఉంటే దానిని పెడచెవిన పెట్టి మాపై నిందమోపిబయటపడ్డాడు. ప్రభుత్వానికి మొదటి నుంచి చిత్తశుద్ధి కరువైంది. కాలయాపన చేయడానికి తూతూ మంత్రంగా జరపడానికి, మాపై నిందలు మోపడానికి తప్పా ప్రజలకు మంచి చేయాలని ఆలోచన ప్రభుత్వానికి లేదు. బీసీ గోష్ కమిషన్ కేవలం అది కాంగ్రెస్ పార్టీ కమిషన్. జీవధారగా ఉన్న కాళేశ్వరం ద్వారా నీళ్లను వాడుకుంటూనే దానిని విఫల ప్రాజెక్టుగా చూపించడానికి ప్రభుత్వం మొదటినుంచి ప్రయత్నం చేస్తా ఉంది. వారి ప్రయత్నాలు నేడు పరాకాష్టకు చేరుకున్నాయి. హైకోర్టులో మొట్టికాయలు పడినంకనే 665 పేజీల నివేదికను టేబుల్ చేసిర్రు. పెన్ డ్రైవ్ ను ఇచ్చి దానిపై ఈరోజే చర్చ జరపాలి అంటారు. అంటే నిర్బంధించి చదివి పరీక్ష రాయాలి. ఈరోజే సమాధానం చెప్పాలి. ప్రభుత్వం వద్దనేమో మూడు నెలలుగా రిపోర్టు ఉంటది. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఏమో మిత్రులందరికీ ప్రజెంటేషన్ ఇచ్చి ఏ విధంగా మా పై దాడి చేయాలో చెప్పి ముందే ప్రిపేర్ అయితరు. నాకేమో పొద్దునిచ్చి మధ్యాహ్నం మాట్లాడమంటారు. ఇది ప్రభుత్వ దుర్బుద్ధి. ప్రభుత్వ దుర్నీతి. ఇది రాజకీయ నీతి అనిపించుకోదు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వానికి, ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు సమాన హక్కు ఉండాలి. అనేక ఆరోపణలు చేస్తారు. రిపోర్ట్ ఇవ్వండి అంటే ఇవ్వరు. మేమే ప్రింట్ తీసుకోవాలి. మేమే చర్చించుకోవాలి. మేమే చూసుకోవాలి. తెలంగాణ ప్రజలంతా అవస్థలు పడతా ఉంటే ఎమ్మెల్యేలు నియోజకవర్గంలో ఉండాల్సిన సమయంలో ఇక్కడికి వచ్చి వేసి చూడాల్సిన సమయం ఏర్పడింది. అసమర్థ, అనుభవాలేమి సీఎం ఉన్నాడు కాబట్టే ఈ పరిస్థితి ఏర్పడింది. సాక్షాత్తు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేనే నేను సభకు రాను ప్రజలంతా ఇబ్బందులుపడుతున్నారు. నియోజకవర్గం లోనే ఉంటా అని చెప్పి ప్రజల్లో తిరుగుతున్నడు. ప్రజలకు అండగా ఉన్నడు. సొంత పార్టీ కి చెందిన ఎమ్మెల్యే మాటకే విలువ లేని దౌర్భాగ్య పరిస్థితిలో ప్రభుత్వం ఉందంటే,పార్టీలకుచెందినఎమ్మెల్యేలకు ఏ గౌరవం ఇస్తదో అర్థం చేసుకోవచ్చు.

# గణేష్ నవరాత్రులు ఐక్యత సోదరభావానికి ప్రతీక

❑ సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా





**కొత్తగూడెం ఆగస్టు 31 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ఆదివారం స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. ఉత్సవ కమిటీ లతో మాట్లాడి వారి అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు మంచి ఆలోచనలు సత్సంకల్పాలను పెంచుతాయి శాంతి సౌభ్రాతృత్వంతో ఉత్సావాలు జరుపుకోవాలి అన్నదానం మానవ సేవలో అత్యున్నతమైనది ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం వినాయక పూజతో సమానం అన్నారు. ఉత్సవ కమిటీలను అభినందించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాబీర్ పాషా ను ఉత్సవ కమిటీ వారు సన్మానించారు. ఆయన వెంట మాజీ కౌన్సిలర్లు సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన బిజెపి నాయకులు





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 31:(నవభూమి ప్రతినిధి)** బీజేపీ ఆధ్వర్యంలో గండిమైసమ్మ చౌరస్తా లోప్రధాని నరేంద్ర మోడీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీజేపీ శ్రేణులుఈ కార్యక్రమం లో మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.సీనియర్ నాయకులు జిల్లా ప్రధానకార్యదర్శి డి విగ్నేశ్వర్ జిల్లా ఉపాధ్యక్షురాలు మాజీ సర్పంచ్ కొమ్ము మంగమ్మ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి పాల్గొన్నారు మున్సిపల్ అధ్యక్షులు కృష్ణారెడ్డి మరియు నాయకులు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ అహర్నిశలు శ్రమించి అసమానతలు బాపుతూ విదేశీ దండయాత్రలు ఎదుర్కొంటూ దేశాన్ని ఉన్నత స్థానానికి తీసురావడానికి ప్రయత్నిస్తుంటే దేశానికి స్వతంత్ర%శీ% తెచ్చినం అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీకి చెందిన రాహుల్ గాండి అనే వ్యక్తి ఉన్నతమైన ఉత్తమమైన ఒక గొప్ప దేశానికి ప్రతిపక్ష నాయకుడు పోయి విదేశాలకు టైమ్ పాస్ కు పోయి అక్కడ సొంత దేశం గురించి హేళన మాట్లాడుతూ అవమానిస్తాడు దేశంలో ఉంటూశక్తితో పోరాడుతూన్నా అంటాడు సంస్కృతిని అవమానిస్తాడు సంప్రదాయాలను అవమానిసాడు ఆఖరికి మహిళలును ప్రధాని మాతృమూర్తిని అవమిస్తాడు ఇలాంటి వాడిని ప్రతిపక్షపార్టీ నాయకుడుగా దేశం మరియు నాయకుడుగా ఉన్న కాంగ్రెస్పార్టీకార్యకర్తలుసిగ్గుపడుతున్నారు ఇలాంటి చిల్లర మాటలు మనకపోతే చెప్పులతో సత్కారం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు కాంగ్రెస్ పార్టీ అంటేనే అరాచకం అవినీతి, మరియు తీవ్రవాదులకు స్తావరం కాంగ్రెస్ హటావో దేశ్ బచావో అని నినదించారు ఆనంతరం బీజేపీ మున్సిపల్ కార్యాలయం లో ప్రధాని మోడీ మన్ కి బాత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు తురాయి భాను గౌడ్, దమ్మగారి సీతారాంరెడ్డి,మాజీ కౌన్సిలర్ ఉపాధ్యక్షులు ఎంబరి ఆంజనేయులు,ఉపాధ్యక్షురాలు ఎన్ రోజా,కోశాధికారి కొమ్ము ప్రశాంత్, సీనియర్ నాయకులు డి ప్రభాకర్ రెడ్డి,ఆర్ నర్సింహా చారీ,యశ్వంత్ రెడ్డి,నామాల శ్రీకాంత్ నేత,ఆకుల విజయ్,దశరథ్ యాదవ్,ఆకుల యశ్వంత్,క్యాసారం శ్రీనివాస్ యాదవ్,పోలింగ్ బూత్ అధ్యక్షులు పి మాధవరెడ్డి,అందె అశోక్,క్యాసారం గణేష్,గాగిల్లాపూర్ చిన్న,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి మహిళకు రూ.2500లు ఇవ్వాలి

❑ మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు అరికట్టాలి

❑ పిఓడబ్ల్యు రాష్ట్ర నాయకురాలు తోడెం దుర్గ డిమాండ్








**ములకలపల్లి ఆగస్టు 31 నవభూమి:** మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని, వెంటనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2500 రూపాయలు ప్రతి మహిళ అకౌంట్ లో జమ చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ కార్యదర్శి తోడెం దుర్గ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములకలపల్లి మండల పరిధిలో మూకమామిడి గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం మండల మహాసభ మడకం విజయ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సభను ఉద్దేశించి డివిజన్ కార్యదర్శి తోడెం దుర్గ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ ల మీద అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ప్రతి నెల 2500 రూపాయలు ఇస్తానని చెప్పి ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని, ప్రభుత్వం ఇకనైనా స్పందించి ప్రతి మహిళా ఎకౌంట్లో డబ్బులు జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు అన్ని విధాలుగా సమాన హక్కులు కల్పించాలని, మహిళల మీద జరుగుతున్న దాడులు, అత్యాచారాలు ప్రభుత్వాలు అరికట్టాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో మద్యం ఏరులై పారుతున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరికాదని, గ్రామాలలో బెల్ట్ షాపులు అరికట్టి కుటుంబాలను కాపాడాల్సిన ప్రభుత్వాలు గ్రామాలలో మద్యాన్ని విచ్చలవిడిగా అమ్మనివ్వడం సరికాదని, మద్యానికి పద్యానికి బానిసై ఎన్నో కుటుంబాలు రోడ్డుపాలవుతున్నాయని, ప్రభుత్వాం మాత్రం నివారణ చర్యలు తీసుకోవడంలో విఫలం అయ్యిందని ప్రభుత్వాన్ని విమర్శించారు. గత వారం పది రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు గ్రామాలలో దోమలు ప్రబలి ప్రతి ఇంటిలో విష జ్వరాల బారిన పడుతున్న ప్రభుత్వాం మాత్రం పట్టించుకోవట్లేదు. ప్రభుత్వం వైద్య అధికారులను ఆదేశించి వెంటనే గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, ప్రతి గ్రామంలో బ్లీచింగ్ శానిటరీ,క్లీనింగ్ వంటి పారిశుద్ధ్యం కార్యక్రమాలు చేపట్టాలి. ప్రతి ఇంటికి దోమతెరలు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్, పార్టీ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ మాట్లాడుతూ మహిళలను ఉద్దేశించి సమాజంలో మహిళల మీద జరుగుతున్న దాడులు అరికట్టాలని, సమాజంలో స్త్రీ పురుషులు వంటి భేదాలు లేకుండా ఇద్దరికీ సమాన హక్కులు కల్పించి మహిళలు అన్ని విధాలుగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, చట్టాలపై ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలని మాట్లాడారు. అనంతరం ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ అధ్యక్షురాలు నూప సరోజిని, రైతు సంఘం మండల కార్యదర్శి ఎర్ర గొర్ల రామారావు, పౌర హక్కుల సంఘం నాయకులు బండారి నాగేంద్రబాబు మాట్లాడారు. అనంతరం నూతన కమిటీని ప్రవేశపెట్టడం జరిగింది. సంఘ అధ్యక్ష,కార్యదర్శులుగా మడకం విజయ, కల్లూరి పద్మ, ఉపాధ్యక్షులు ఇర్పా తులసమ్మ, సహాయ కార్యదర్శిగా మోడియం శ్యామల, కోశాధికారిగా తురసం భవాని ని ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులుగా సున్నం రమాదేవి, పదం పాపమ్మ, సోడే ముత్తమ్మ, ఈసం శ్రీలత, పొడియం పుష్ప, సోయం సుహాసిని, బండారు సుహాసిని, ఈర్ప జయమ్మ, పాయం వెంకటమ్మ, కనకం దుర్గ, పద్దం శ్యామల తదితరులను మండల సభ్యురాలుగా ఎన్నుకోవడం జరిగింది.

# పలు గణేశ్ మండపాలు సందర్శించిన ఎర్రబెల్లి సతీష్‌రావు

■ సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం పెంపొందేందుకు వేదిక గణేశ్ ఉత్సవాలు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 31:** గణనాధుని నవరాత్రుల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం 124వ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో గణేశ్ మండపాలను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు సందర్శించారు. ఎన్‌టీఆర్ నగర్, పీజేఆర్ నగర్, దత్తాత్రేయ కాలనీ, మహాంకాళి నగర్, తంగరాజు బస్తీ, పాపమ్మ బస్తీ, ఇందిరా హిల్స్, ఆల్విన్ కాలనీ, సాయి నగర్‌తో పాటు ఇతర కాలనీల్లోని మండపాలలో విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలలో పాల్గొని భక్తులకు ఆయన ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సతీష్‌రావు మాట్లాడుతూ...గణనాధుడి ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో సుఖశాంతులు, ఐశ్వర్యం నెలకొనాలని కోరుకున్నారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం పెంపొందేందుకు గణేశ్ ఉత్సవాలు వేదికవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

